TGTEL/25/A3603

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

PUBLISHED FROM HYDERABAD AND VIJAYAWADA

హైదరాబాద్ సంపుటి: 01 సంచిక : 222 ఆదివారం, జూన్ 28, 2026 పేజీలు :8 వెల.1/-

ఆరోగ్యవంతమైన మెడ్చల్ కోసం నమ్మకమైన వైద్య నిపుణులు

అత్యుత్తమమైన సేవలు,
ప్రతి అడుగులో మరింత శ్రద్ధ.

జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

మా ప్రత్యేకతలు
- అత్యవసర & క్రిటికల్ కేర్
- ప్రమాద సేవలు
- ప్రస్తూతి & గైనకాలజీ
- ఆర్థోపెడిక్స్
- జాయింట్ రీప్లేస్‌మెంట్స్
- జనరల్ మెడిసిన్
- జనరల్ సర్జరీ
- మ్యాక్సిలో ఫేషియల్ సర్జరీ
- పిల్లల వైద్యం & శిశు సంరక్షణ
- న్యూరాలజీ • న్యూరోసర్జరీ
- ప్లాస్టిక్ సర్జరీ • పల్మనాలజీ
- యూరాలజీ • డెర్మటాలజీ
- సైకియాట్రీ • ఫిజియోథెరపీ




నమ్మకమైన వైద్యం | నైతిక వైద్య సేవలు | చికిత్సే ముందుగా | నిపుణుల క్లినికల్ సంరక్షణ

అన్ని ఇన్సూరెన్స్ క్యాష్‌లెస్ సౌకర్యం | 24/7 అత్యవసర సేవలు | అత్యాధునిక అంబులెన్స్

+91 85230 89599 +91 86889 09384

www.jaitrahospitals.com • ITI పక్కన, NH 44, చంద్ర నగర్, మెడ్చల్, తెలంగాణ - 501401.

## ఇంధనం ధరలు ఎందుకు తగ్గించడం లేదు: ఖర్గే



న్యూఢిల్లీ : అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇంధనం ధరలను ఎందుకు తగ్గించడం లేదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వ ఇంధన ధరలను తగ్గించకుండా ప్రజలను దోచుకుంటోందని తన ఎక్స్ ఖాతాలో ఆరోపించారు. పశ్చిమాసియాలో యుద్ధం బీభత్సంగా ఉన్నప్పుడు క్రూడ్ ఆయిల్ బ్యారెల్‌కు 135 డాలర్ల ధర ఉండేదని, పెట్రోలు లీటరు రూ.94.77కు, డీజిల్ లీటరు రూ.87.67కు విక్రయించేవారని, ఇప్పుడు క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు70.71 డాలర్ల వరకు తగ్గిందని ఉదహరించారు. అయినా కేంద్రం ధరలు తగ్గించడం లేదని విమర్శించారు.

## అప్రమత్తంగా లేకపోతే అర్హులైన వారి ఓట్లు తొలగిపోయే అవకాశం:

**డా.కోట నీలిమ**

ఓటరు సవరణ ప్రక్రియలో అప్రమత్తంగా లేకపోతే అర్హులైన వారి ఓట్లు తొలగిపోయే అవకాశం ఉందని పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ కోట నీలిమ తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు రాజ్యాంగ ప్రాథమిక హక్కు అని.. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని సీసీ నగర్ 120, 121 బూత్‌ల్లో డీసీ, ఈఆర్‌వో సుజాత, బీఎల్‌ఏ ఆగస్టీన్, బీఎల్‌వో అరుణ, స్థానిక నాయకులతో కలిసి కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను శనివారం ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించారు. ఈ క్రమంలో ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటరు సవరణ ప్రక్రియలో అప్రమత్తంగా లేకపోతే అర్హులైనవారి ఓట్లు తొలగి పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. బీఎల్‌వోలు ఇచ్చే ఎన్యూమరేషన్ ఫారం నింపి ఇవ్వాలని.. అప్పుడే ఓటు తొలగకుండా ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం రాఖీ నగర్ డివిజన్ 151 బూత్, బీకే గూడ డివిజన్ 205 బూత్ నెంబర్లలో స్థానిక ఃఒంలు అతీక్, బాసిత్ అలీ ఖాన్, ఃఒూలు అర్వింద్, సునీత, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైన రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు, ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముందుగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్యూమరేషన్ ఫారం నింపాలని సూచించారు. ప్రజలు తమ ఓటరు వివరాలను ఒకసారి తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, అవసరమైతే వెంటనే సవరణలు చేయించుకోవాలని సూచించారు. ఫారం నింపే ప్రక్రియలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు.

## మాదకద్రవ్యాల చట్టంలో లొసుగుల్ని తొలగిస్తాం

### అందుకు మీ సూచనలూ అందించండి - రాష్ట్రాలను కోరిన అమిత్ షా




దిల్లీ: మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల (ఎన్‌డీపీఎస్) చట్టాన్ని పునఃపరిశీలించి, అందులోని లొసుగులను తొలగించేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. ఈ సవరణల కోసం సూచనలు చేయాలని రాష్ట్రాలను కోరారు. దిల్లీలో శుక్రవారం నిర్వహించిన నార్కో-కోఆర్డినేషన్ సెంటర్ (ఎన్‌సీఓఆర్‌డీ) 10వ అత్యున్నత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. మాదకద్రవ్యాల విక్రేతలు, సరఫరాదారుల పట్ల కఠిన వైఖరి అవసరమని నొక్కిచెప్పారు. 2004-2014 మధ్య అధికారులు దాదాపు రూ.40 వేల కోట్ల విలువైన 26 లక్షల కిలోల కృత్రిమ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకోగా.. 2014-26 మధ్య రూ.1.84 లక్షల కోట్ల విలువైన 1.18 కోట్ల కేజీల కృత్రిమ మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారని షా తెలిపారు. 'మా ప్రచారం విజయం దిశగా సాగుతోందనడానికి ఇదే సాక్ష్యం' అని పేర్కొన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా.. 'గుర్తించడం, అడ్డుకోవడం, నాశనం చేయడం' అనే మూడంచెల విధానాన్ని షా ఆవిష్కరించారు. దీంతోపాటు 2026-29 కాలానికి గానూ.. మాదకద్రవ్యాల నియంత్రణపై ఒక విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశారు.

వందేమాతరం.. దేశ పునర్నిర్మాణానికితోడ్పడే మంత్రం

వందేమాతరం కేవలం దేశభక్తి గీతం కాదని, అది దేశ పునర్నిర్మాణానికి తోడ్పడే మంత్రమని షా అన్నారు. వందేమాతరాన్ని రచించిన బంకించంద్ర ఛటర్జీ జయంతిని పురస్కరించుకొని ఈ వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణకు బంపర్ ఆఫర్

# కేంద్ర కేబినెట్‌లోకి ఇద్దరు..ఓ రెడ్డి..ఓ బీసీ..!



హైదరాబాద్ : తెలంగాణపై బీజేపీ సీరియస్‌గానే ఉన్నది అధికారం దక్కించుకోవడమే కేంద్రంగా ఏమి చేయాలో అన్నీ చేయడానికి సిద్ధపడింది. సేమ్ చంద్రబాబు తరహాలో అవును..చంద్రబాబు కూడా ఎక్కడ తగ్గాలో ఎక్కడ నెగ్గాలో తెలిసినవారు పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పుడం..ఏటికి ఎదురీదుతున్నప్పుడం, ఎవరితోనైనా చేతులు కలుపుతాడు అంతిమ లక్ష్యం అధికారం చేజిక్కించుకోవడం.ఇప్పుడు మోడీ, అమిత్ షాల ద్వయం తెలంగాణను తమ ఖాతాలో వేసుకునేందుకు పావులు కదుపుతున్నది. వ్యూహాలకు మరింతగా పదును పెడుతున్నది. మరో రెండు, మూడు రోజుల్లో కేంద్రం చేపట్టబోయే కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో తెలంగాణకు రెండు మంత్రి పదవులు దక్కనున్నాయి.ఒక్కటి ఇస్తే అదే పదివేలు అనుకుంటున్నారంతా అలాంటిది రెండు ఇవ్వాలనే కచ్చితమైన నిర్ణయానికి వచ్చినట్టుగా ఢిల్లీ పెద్దలు చర్చించుకుంటున్నారు. ఇందులోనూ సామాజిక సమీకరణలకు పెద్దపీట వేయనున్నారు. డీకే అరుణ, ఈటల రాజేందర్‌లకు దాదాపుగా కేబినెట్‌లో బెర్త్ ఖరారైందని తెలుస్తోంది.

మొదటి నుంచి వీరిద్దరి పేర్లు ప్రధానంగా చర్చలో ఉన్నాయి. కానీ ఇద్దరికీ ఇవ్వడం కష్టమేననే భావన అందరిలో ఉంది.ఇప్పటికే బండి సంజయ్, కిషన్‌రెడ్డిలకు మంత్రి పదవులున్నాయి. మరో ఇద్దరికి ఇవ్వకున్నా,ఈటల రాజేందర్‌కు వస్తుందనే ప్రచారం ఉండే. ఆయన బీఆరెస్ పార్టీని వీడిన తరువాత అమిత్ షా అభయం మేరకే బీజేపీలో చేరారు. మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి ఆయన ఎంపీగా గెలిచారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఆయనకు అపార అనుభవం ఉంది. బీసీ ముదిరాజ్ కులానికి చెందిన ఈటల రాజేందర్‌కు మాస్ లీడర్‌గా మంచి ఫాలోయింగ్ ఉంది. ఆయన సతీమణి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ఆ వర్గం నుంచి కూడా ఈటల రాజేందర్‌కు బలమైన మద్దతు లభిస్తోంది.ఈ నేపథ్యంలో ఈటల రాజేందర్‌కు మంత్రి పదవి ఇస్తే పార్టీని మరింత బలోపేతం దిశగా తీసుకెళ్తాడని, బీజేపీని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడం పక్కా అనే సమాచారం కేంద్రానికి ఎప్పటికప్పుడు చేరవేస్తూనే ఉన్నారు. మోడీ, అమిత్ షాలు కూడా ఈటలకు ప్రామిస్ చేసి ఉన్న నేపథ్యంలో సమయం కోసం చూస్తున్నారు.ఇప్పటికే ఆయన్ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని చేయాలనే ఆలోచన చేసింది అధిష్టానం. కానీ ఇక్కడ కిషన్‌రెడ్డి అడ్డు తగిలాడు. మధ్యే మార్గంగా రాంచంద్రారావును తీసుకొచ్చి, ఆయనకు అధ్యక్ష పగ్గాలు అందించారు. అప్పట్నుంచి పూర్తిగా డిసాప్పాయింటెడ్‌గానే ఉన్నాడు ఈటల. తన పనేదో తాను చేసుకుంటూ పోతున్నాడు. ఎక్కడా వివాదాలు లేవు. పెద్దగా వార్తల్లో లేడు.తన అనుచరగణాన్ని కాపాడుకుంటూ వస్తున్నాడు. పార్టీలో కూడా క్రియాశీలకంగా కనిపించడం లేదు.ఇక్కడి నేతలపై అలకపాన్పెక్కిన ఈటలకు మంత్రి పదవి ఇవ్వడం మూలంగా ఆయన నాయకత్వానికి, పార్టీకి కూడా బూస్టింగ్ ఇచ్చినట్టవుతుందని భావిస్తోంది అధిష్టానం. ఇక డీకే అరుణకు ఇవ్వడం ద్వారా రెడ్డి సామాజికవర్గాన్ని మచ్చిక చేసుకుని పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే ఆలోచన ఉంది. డీకే అరుణ మహబూబ్ నగర్ నుంచి ఎంపీగా ఉన్నారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా కూడా సేవలందిస్తున్నారు

## ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తుంది: మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ : ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కొంతమంది కార్మిక సంఘాల నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన అన్నారు.ఆర్టీసీ సమ్మె సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో లతో కలిసి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారులు ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి,ఇతర ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రతి కార్మిక సంఘం నుంచి ఇద్దరు చొప్పున దాదాపు 30 మంది కార్మిక సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా 14 గంటల పాటు చర్చించి అందరి ఆమోదంతో ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి గుర్తు చేశారు.సమావేశంలో మొత్తం 32 డిమాండ్లలో 29 అంశాలు ఆర్టీసీ యాజమాన్యం పరిధిలో, మూడు అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నట్లు నిర్ణయించడం జరిగిందన్నారు. యాజమాన్యం పరిధిలో ఉన్న 29 అంశాల పరిష్కారానికి ఈడి ల కమిటీ ద్వారా ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పరిధిలో ఉన్న మూడు కీలక అంశాలైన ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికలు, 2021 పీఆర్సీ, ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం.పీఆర్సీ విషయంలో ప్రభుత్వం ప్రకటించిన 11 శాతం జూలై నెల జీతాల నుంచే అమల్లోకి రానుందని తెలిపారు.ఆర్టీసీ కార్మికుల మొదటి డిమాండ్ ఆర్టీసీ గుర్తింపు సంఘాలు ఎన్నికలు అని ఇప్పుడు మాట మార్చి ప్రజలను,కార్మికులను పక్కదోవ పట్టించడం సరికాదన్నారు.ఆర్టీసీ విలీనానికి సంబంధించి విధివిధానాలు రూపొందించే అధికారుల కమిటీలో కార్మిక ప్రతినిధులు తప్పనిసరిగా ఉండాలని సమావేశంలో కార్మికులు ఏకగ్రీవంగా నిర్ణయించారని మంత్రి పేర్కొన్నారు. అయితే ఆ కమిటీలో ఉండే కార్మిక నాయకులు గుర్తింపు పొందిన సంఘం నుంచి ఉండాలంటే ముందుగా గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలనే నిర్ణయం అందరి సమక్షంలో తీసుకున్నామని వెల్లడించారు.

## పల్స్ పోలియో ఏర్పాట్లపై మంత్రి దామోదర్ సమీక్ష



హైదరాబాద్: అయిదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై శుక్రవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్యాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. 'రాష్ట్రంలోని నవజాత శిశువులు మొదలుకుని 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. జూన్ 28న రాష్ట్రవ్యాప్తంగా పోలియో బూత్‌లలో డ్రాప్స్ వేస్తారు. ఈ నెల 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి మిగతా చిన్నారులకూ పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేశాం. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లో పట్టణ ప్రాంతాలు అధికంగా ఉండటంతో జులై 1న అదనంగా మరో రోజు కార్యక్రమం కొనసాగుతుంది' అని మంత్రి తెలిపారు.

## కేంద్రం.. అంచనాలకు మించి యూరియా ఇచ్చింది

### సమర్థ పంపిణీ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే: కిషన్‌రెడ్డి



దిల్లీ, హైదరాబాద్: అంచనాలకు అదనంగా కేంద్రం తెలంగాణకు యూరియా కేటాయించిందని, రైతులకు సమర్థంగా పంపిణీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి స్పష్టంచేశారు. ఎరువుల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. "అంతర్జాతీయంగా అనిశ్చితి నెలకొన్నా.. తెలంగాణ సహా దేశవ్యాప్తంగా పంపిణీ చేయడానికి సరిపడా యూరియా, డీఏపీ, ఎన్‌పీకే ఎరువులు ఉన్నాయి. 2025-26 రబీలో తెలంగాణకు 10.40 లక్షల టన్నుల యూరియా, 1.45 లక్షల టన్నుల డీఏపీ, 7 లక్షల టన్నుల ఎన్‌పీకే ఎరువులు అవసరమవుతాయని అంచనా వేయగా.... కేంద్రం 12.01 లక్షల టన్నుల యూరియా, 2.55 లక్షల టన్నుల డీఏపీ, 9.47 లక్షల టన్నుల ఎన్‌పీకేను సరఫరా చేసింది. ఖరీఫ్‌లోనూ ఇలానే ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందించాం. రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్‌ఎఫ్‌సీఎల్) ఉత్పత్తి చేస్తున్న యూరియా రాష్ట్ర రైతులకు అందుబాటులో ఉంది. క్షేత్రస్థాయిలో రైతులకు సమర్థంగా పంపిణీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే" అని కిషన్‌రెడ్డి స్పష్టంచేశారు.

## తుంగభద్ర నీటి వాటాలపై సీఎం స్పష్టతనివ్వాలి: రామచందర్‌రావు



హైదరాబాద్: తుంగభద్ర నీటి వాటాల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు స్పష్టతనివ్వాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "తుంగభద్ర వాటాల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో తాజాగా భేటీ అయ్యారు. అంతర్గతంగా కేంద్ర మంత్రితో ఏం మాట్లాడారో.. రాష్ట్ర ప్రయోజనాలపై ఎలాంటి హామీలు తీసుకున్నారో ప్రజలకు స్పష్టత ఇవ్వాలి. కర్ణాటకలో ప్రతిపాదించిన నవేలి రిజర్వాయర్ 35 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌లోని గుండ్రేవుల ప్రాజెక్టు 20 టీఎంసీలు వాడే అవకాశం ఉంది. కానీ, వీటికి ట్రైబ్యునల్ కేటాయింపులు లేవు. తెలంగాణకు రావాల్సిన 15.9 టీఎంసీల నీటి వాటా దెబ్బతిని 5 టీఎంసీలు మాత్రమే వచ్చే ప్రమాదం ఉంది. ఈ అంశాలపై సీఎం స్పష్టత ఇవ్వాలి.

**రేపటి నుంచి నితిన్ నబీన్ పర్యటన**

పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మూడు రోజుల పర్యటన కోసం ఈ నెల 28న రాష్ట్రానికి వస్తున్నారు. ఆదివారం శంషాబాద్ సమీపంలో భాజపా రంగారెడ్డి జిల్లా కార్యాలయంతోపాటు మరో 9 కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించి.. సాయంత్రం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో పార్టీ నేతలతో సమావేశమవుతారు. రెండో రోజు ఉదయం వీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులతో భేటీ అనంతరం భువనగిరి మీదుగా వరంగల్‌కు చేరుకొని గిరిజనులను కలుస్తారు. మూడో రోజు ఘట్‌కేసర్‌లో జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొంటారు" అని రామచందర్‌రావు తెలిపారు.

## సంపాదకీయం

**ఆదివారం, జూన్ 28, 2026**

## వాషింగ్ మెఃషిన్ గా మారుతున్న అధికార పక్షం

ఎమర్జెన్సీని ప్రకటించి 51 సంవత్సరాలు గడిచినా, భారతదేశం తన ప్రజాస్వామ్య చరిత్రలోని అత్యంత వివాదాస్పద అధ్యాయాలలో ఒకదానిపై చర్చను కొనసాగిస్తోంది. ఆ చర్చ సమంజసమే కావచ్చు. ఎమర్జెన్సీ పరిశీలన, విమర్శ, చారిత్రక పరిశీలనకు అర్హమైనది. అయితే, ప్రజలు, చరిత్ర రెండూ ఎప్పుడో తీర్పు వెలువరించిన ఒక చారిత్రక సంఘటనగా కాకుండా, భారతీయ జనతా పార్టీ దీనిని ఒక సమకాలీన రాజకీయ సమస్యగా ఎందుకు పరిగణిస్తూనే ఉందనేది అంత సులభంగా అర్థం కాని విషయం. వాస్తవానికి, భారతదేశంలో ప్రజాస్వామ్యం ఇటీవల వెనకడుగు వేయడాన్ని పరిగణనలోకి తీసుకుంటే, అప్రకటిత ఎమర్జెన్సీని విధించింది బిజెపియే. రాజకీయ పార్టీలను విచ్ఛిన్నం చేయడం, ఫిరాయింపులను ప్రోత్సహించడం, మీడియా యాజమాన్యంలోని ఒక పెద్ద విభాగంపై ఉక్కుపిడికిలి బిగించడం, ఆశ్రితపెట్టుబడిదారీ విధానం, సంస్థల గొంతు నొక్కడం, కేంద్ర దర్యాప్తు ఏజెన్సీలను దుర్వినియోగం చేయడం – ఇవన్నీ ఎమర్జెన్సీ లక్షణాలు, ఇవి ఇప్పటికీ అమలులో ఉన్నాయి. కాంగ్రెస్ సమకాలీకులలో చాలామంది కూడా, ఎమర్జెన్సీ గురించి లోతుగా పరిశోధించడానికి లేదా చర్చించడానికి తరచుగా ఇబ్బందిపడతారు. ఎమర్జెన్సీ దోషరహితమైనదని కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ వాదించలేదు. దశాబ్దాలుగా, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌లతో సహా దాని అగ్ర నాయకత్వం, ఆ కాలంలో జరిగిన దురాగతాలను బహిరంగంగా అంగీకరించింది. ఇందిరా గాంధీ స్వయంగా 1977లో ఎన్నికలు నిర్వహించి ప్రజల తీర్పును కోరారు. ఓడిపోయినప్పుడు ఓటర్ల తీర్పును అంగీకరించారు. ఆమె స్వయంగా మరో వేయేళ్లు వరకు దేశంలో ఎమర్జెన్సీ విధించే పరిస్థితి రాదనీ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నాయకత్వం చరిత్రలోని ఆ అధ్యాయం పట్ల పదేపదే విచారం వ్యక్తం చేసింది. అయినప్పటికీ, ప్రతి సంవత్సరం, ముఖ్యంగా జూన్ 25వ తేదీ చుట్టూ, బిజెపి ఎమర్జెన్సీని ఒక రాజకీయ ఆయుధంగా పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తుంది. దీని ఉద్దేశం చారిత్రక పరిశీలన కాదు. ఇది ఒక రాజకీయ సమీకరణ.తన వర్తమానంపై విశ్వాసం ఉన్న ప్రభుత్వం, తన పరిపాలన ద్వారా ప్రజల మెప్పు పొందగలమని ఆత్మవిశ్వాసం గల ప్రభుత్వం, దాదాపు అర్ధ శతాబ్దం క్రితం ఉనికిలో లేకుండాపోయిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరంతరం ప్రచారం చేయవలసిన అవసరం ఉండదు. పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వం మారగానే ఇటీవల కోల్‌కతా అంతటా జరిగిన కూల్చివేతల పరంపర ఎమెర్జెన్సీ నాటి దారుణమైన రోజులను గుర్తుకు తెచ్చింది. సీల్దా, హౌరా, దమ్ దమ్, జాదవ్‌పూర్, ఇతర ప్రాంతాలలో తోపుడు బండ్ల వ్యాపారులు, చిన్న వ్యాపారులు, విక్రయదారులు, మురికివాడల నివాసితుల జీవనోపాధిని నాశనం చేసింది. అధికారులు 'అభివృద్ధి', 'సుందరీకరణ' అని పిలిచేది, వాస్తవానికి, శ్రామిక కుటుంబాలు దశాబ్దాలుగా చెమటోడ్చి నిర్మించుకున్న ఇళ్లను, వ్యాపారాలను రాత్రికి రాత్రే కూల్చివేయడమే. మే 16– 17 తేదీల రాత్రి, రైల్వే అధికారులు, భద్రతా దళాలు అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద సీల్దా స్టేషన్‌లోని కియోస్కులు, స్టాల్స్‌ను కూల్చివేశారు. ఇదే తరహా చర్యలు మే 16న హౌరాలో, మే 31 రాత్రి దమ్ దమ్ జంక్షన్‌లో, జూన్ 7– 8 తేదీల రాత్రి జాదవ్‌పూర్‌లో జరిగాయి. జాదవ్‌పూర్‌లో, వీధి వ్యాపారులు, విద్యార్థులు, కార్మిక సంఘాల కార్యకర్తలు బుల్డోజర్ల ముందు శాంతియుతంగా కూర్చున్నప్పుడు, వారిపై లాఠీచార్జీలు,అరెస్టులు జరిగాయి. వృద్ధ వీధి వ్యాపారులు తమ జీవితపు ఆనవాళ్ల కోసం శిథిలాలలో వెతుక్కోవాల్సి వచ్చింది. కార్మికులకు సంఘీభావం తెలిపినందుకు విద్యార్థులు, కార్యకర్తలను కొట్టారు. ప్రభావిత వర్గాలు చర్చలకు వెళ్ళినప్పుడు, వారిని పట్టించుకోలేదు. వారి డిమాండ్ చాలా సరళమైనది:ఉత్తరప్రదేశ్ నుండి మధ్యప్రదేశ్ మీదుగా రాజస్థాన్ వరకు, కూల్చివేత చర్యలను పట్టణ ప్రణాళిక సాధనాలుగా కాకుండా, ప్రభుత్వ ఆధిపత్య ప్రదర్శనలుగా ప్రయోగించారు. ఇవి ప్రధానంగా శ్రామిక పేదలు, వలస కార్మికులు, అసంఘటిత కార్మికులను (తరచుగా మైనారిటీలు) లక్ష్యంగా చేసుకున్నాయి. వీరికి ప్రతిఘటించడానికి అతి తక్కువ వనరులు, అతి తక్కువ రాజకీయ రక్షణ ఉంటాయి. ప్రయోగించిన ప్రతి బుల్డోజర్‌తో, తాను పనికిరానివారిగా భావించిన వారిపై బలాన్ని ప్రయోగించడానికి సిద్ధంగా ఉన్నానని బిజెపి తన 'బేస్'కు సంకేతం ఇస్తుంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా ఒక వర్గం వారి ఇల్లు లేదా జీవనోపాధి రాత్రికి రాత్రే తుడిచిపెట్టుకుపోయిన ప్రతిసారీ ప్రజాస్వామ్య జవాబుదారీతనం క్షీణిస్తుంది. గత ఐదేళ్లలో భారతదేశవ్యాప్తంగా కూల్చివేతలు 379% పెరిగాయని పరిశోధనా సంస్థలు నమోదు చేశాయి. నేడు అధికార కేంద్రీకరణ శృతిమించిపోతుంది. ప్రజాస్వామ్యంలో నిరసనలు, భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడం కీలకం. అయితే, కీలక నిర్ణయాల విషయంలో సహితం మంత్రివర్గంలో కూడా సవివరంగా చర్చలు ఉండటం లేదు. అధికార పక్షం 'వాషింగ్ మెషిన్'గా మారిపోయింది. ఈ మొత్తం ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని పరిహాసం కావించడమే కాగలదు. ఎమెర్జెన్సీలో మాదిరిగా న్యాయవ్యవస్థ సైతం నిస్సహాయంగా ప్రేక్షకపాత్రకు పరిమితం అవుతుంది.

**- ఎడిటర్**

# ఉద్యోగాల మధ్య కవిత చిచ్చు

హైదరాబాద్, జూన్ 27, (న్యూస్ పల్స్) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగా, ఆంధ్రప్రదేశ్‌గా విడిపోయి పదేళ్లు దాటింది. పదేళ్లు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను కేంద్రం ప్రకటించింది. పునర్విభజన చట్టంలో చేరింది. దీంతో ఇంతకాలం విద్య, ఉద్యోగాల్లో తెలంగాణవారు ఆంధ్రాలో, ఆంధ్రావారు తెలంగాణలో పోటీ పడ్డారు. విభజన చట్టం ప్రకారం గడువు ముగిసింది. దీంతో ఇప్పుడు ఎవరి రాష్ట్రం వారిది. ఎవరి పాలన వారిది. ఎవరి కాలేజీలు వారివి, ఎవరి ఉద్యోగాలు వారిని ఈమేరకు తెలంగాణ కూడా అసెంబ్లీలో చట్టం చేసింది స్థానిక విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో 95 శాతం స్థానికులకే దక్కాలని నిర్ణయించింది. ఇక 5 శాతం ఉద్యోగాల కోసం ఎవరైనా పోటీ పడొచ్చు. ఇలాంటి సమయంలో టీఆర్‌ఎస్(తెలంగాణ రక్షణ సేన)అధ్యక్షురాలు కల్వకుంట్ల రెండ రాష్ట్రాల మధ్య మళ్లీ చిచ్చు పెట్టే ప్రయత్నం చేశారు. 'ఆంధ్రాలో మన పిల్లలకు ఉద్యోగాలు ఇస్తారా? తెలంగాణలో ఆంధ్రా పిల్లలకు ఎందుకివ్వాలి?" అనే ప్రశ్నలు మళ్లీ వేడిని రాజేశాయి. రాష్ట్ర విభజన తర్వాత 12 ఏళ్లుగా కొనసాగుతున్న స్థానికత, నిరుద్యోగం, వనరుల పంపిణీ సమస్యలను లేవనెత్తుతున్నాయి.కవిత హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో 'తెలంగాణ స్థానికత ? సవాళ్లు' అనే రౌండ్ టేబుల్‌లో మాట్లాడుతూ, తెలంగాణలో ఇంజినీరింగ్ చదివిన ఇతర రాష్ట్రాల(ముఖ్యంగా ఆంధ్రా) విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వడం అన్యాయమని అన్నారు. ఆంధ్రాలో తెలంగాణ వాళ్లను నాన్?లోకల్స్ అని పిలిచి ఉద్యోగాలు నిరాకరించినప్పుడు, తెలంగాణలో ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. ముల్కీ రూల్స్‌ను పునరుద్ధరించాలని, గ్రూప్?1 వంటి నియామకాల్లో స్థానికులకు అన్యాయం జరిగిందని, హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ ఏర్పాటు తర్వాత స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలనే డిమాండ్‌ను బలపరుస్తున్నాయి.1948 తర్వాత హైదరాబాద్ రాష్ట్రంలో ముల్కీ రూల్స్ అమలులో ఉండేవి. స్థానికులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఉండేది. 1956లో ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఈ నిబంధనలు కొనసాగాయి. 1969, 1972లో జరిగిన ఉద్యమాలు స్థానికత సమస్యను మరింత తీవ్రం చేశాయి. 2014లో తెలంగాణ విభజన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య ఉద్యోగుల పంపిణీ, ఆస్తుల విభజన, స్థానిక నిర్వచనం వంటి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానికతను నిర్దేశించే అధికారం రాష్ట్రాలకు ఉంది (భారత రాజ్యాంగం ఆర్టికల్ 16). కానీ కోర్టులు దీనిని న్యాయబద్ధంగా, అతిశయోక్తి లేకుండా అమలు చేయాలని నిర్ణయిస్తాయి.తెలంగాణ ఏర్పాటు వెనుక ఉన్న ప్రధాన కారణాల్లో ఒకటి "నీళ్లు, నిధులు, ఉద్యోగాలు. రాష్ట్ర వనరులు స్థానికులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని అనుకోవడం సహజం. నిరుద్యోగం అధికంగా ఉన్న పరిస్థితిలో ఇది మరింత సమర్థనీయం. ఒక రాష్ట్రం స్థానికులకు ప్రాధాన్యత ఇస్తే, మరొకటి కూడా అలాగే చేయవచ్చు. ఇది రాష్ట్రాల మధ్య సమతుల్యతను తీసుకురావచ్చు. రాష్ట్రాలు తమ ఉద్యోగ నియామకాల్లో నివాస అర్హత నిబంధనలు పెట్టుకోవచ్చు. అనేక రాష్ట్రాలు ఇలా చేస్తున్నాయి.కవిత వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల మధ్య విభజన భావనను మరింత బలపరుస్తాయి. తెలుగు భాష, సంస్కృతి ఒకటే అయినప్పటికీ, మనోళ్లు.. పరాయోళు అనే భావన పెరుగుతుంది. ఇది దీర్ఘకాలికంగా ఆర్థిక సహకారం, వాణిజ్యం, సాంస్కృతిక మార్పిడిని దెబ్బతీస్తుంది. ఉద్యోగాలు కేవలం స్థానికత ఆధారంగా ఇవ్వడం వల్ల ప్రతిభావంతులైన యువతకు అవకాశాలు తగ్గవచ్చు. ప్రైవేట్ రంగం, కంపెనీలు ఇప్పటికే మెరిట్ ఆధారంగా నియామకాలు చేస్తాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా సామర్థ్యం ప్రధానం కావాలి.

కవిత వ్యాఖ్యలు తెలంగాణ యువత ఆందోళనలను బహిరంగంగా లేవనెత్తాయి. స్థానికులకు ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. అయితే ఇది రాజ్యాంగం, చట్టం, మెరిట్‌కు లోబడి ఉండాలి. రెండు రాష్ట్రాలు ఒకదానిపై ఒకటి ఆరోపణలు చేసుకోవడం కాకుండా, తమ తమ యువతకు మరిన్ని అవకాశాలు కల్పించడంపై దృష్టి పెట్టాలి. తెలుగు యువత ఒకటే. వారి భవిష్యత్తు రాజకీయ విభజనల్లో కాక, నాణ్యమైన విద్య, నైపుణ్యాలు, ఆర్థిక అభివృద్ధిలో ఉంది. ఆ దిశగా అందరూ కలిసి పని చేస్తేనే నిజమైన పరిష్కారం సాధ్యం.

# మలుపులు తిరుగుతున్న మెట్రో.

హైదరాబాద్, జూన్ 27, (న్యూస్ పల్స్)హైదరాబాద్ లాంటి అంతర్జాతీయ మహానగరానికి ప్రజా రవాణా వ్యవస్థలో గుండెకాయ లాంటి మెట్రో రైలు ప్రాజెక్టు ఇప్పుడు పూర్తి ప్రభుత్వ పరం కావాల్సిన కీలక తరుణంలో సరికొత్త మలుపులు తిరుగుతోంది. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో ఈ ప్రాజెక్టును నిర్మించి, నిర్వహిస్తున్న నిర్మాణ దిగ్గజం ఎల్అండ్‌టీ దీని నుండి పూర్తిగా తప్పుకుంది. అయితే, ఎల్అండ్‌టీ నుంచి మెట్రో ఫేజ్-1 టేకోవర్ ప్రక్రియ ఇప్పటికే నత్తనడకన సాగుతుండగా, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య తాజా ఢిల్లీ చర్చల తర్వాత రంగంలోకి దేశీ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ క్యాప్స్ రావడం ప్రాజెక్టు భవితవ్యంపై తీవ్ర ఆసక్తితో పాటు పలు ఆందోళనలను రేకెత్తిస్తోంది.ఢిల్లీ వేదికగా జరిగిన ఉన్నత స్థాయి చర్చల అనంతరం ఈ ప్రాజెక్టు వాల్యుయేషన్ బాధ్యతలను ఎస్‌బీఐ క్యాప్స్‌కు అప్పగించారు. ఎల్అండ్‌టీ సంస్థ మెట్రో ప్రాజెక్టు కోసం చేసిన అప్పులు, సేకరించిన నిధులు, రియల్ ఎస్టేట్ ద్వారా వస్తున్న ఆదాయం , ప్రస్తుతం ప్రాజెక్ట్ విలువ ఎంత ఉందనే దానిపై ఎస్‌బీఐ క్యాప్స్ ఒక నిష్పాక్షికమైన నివేదిక ఇవ్వనుంది. దీని ఆధారంగానే తెలంగాణ ప్రభుత్వం ఎల్అండ్‌టీకి ఎంత పరిహారం చెల్లించి ప్రాజెక్టును తన చేతుల్లోకి తీసుకోవాలనేది ఖరారవుతుంది. అయితే, ఈ ప్రక్రియ వల్ల మెట్రో సమస్య త్వరగా పరిష్కారమవుతుందా లేదా వాల్యుయేషన్ల లొసుగులతో మరింత కాలయాపన జరిగి మొదటికే వస్తుందా అనే సందిగ్ధత నెలకొందిరోజుకు దాదాపు 5 లక్షల మందికి పైగా ప్రయాణికులను చేరవేస్తున్నప్పటికీ హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 ఆశించిన స్థాయిలో లాభాలను తీసుకురావడం లేదు. కోవిడ్ లాక్‌డౌన్ దెబ్బ, కా ఐటీ కారిడార్‌లో ఆక్యుపెన్సీ హెచ్చుతగ్గుల వల్ల ఎల్అండ్‌టీ సంస్థ భారీగా నష్టాలను చవిచూసింది. ఇప్పటికే ఇచ్చిన రూ. 3,000 కోట్ల సాఫ్ట్ లోన్ కూడా సంస్థను పూర్తి గట్టెక్కించలేకపోయింది. దీంతో తమ కోర్ బిజినెస్ పైనే దృష్టి పెట్టాలని, మెట్రో లాంటి భారీ రాయితీ ప్రాజెక్టుల నుండి గౌరవప్రదంగా తప్పుకోవాలని ఎల్అండ్‌టీ భావిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిగా సింగిల్ హ్యాండ్‌తో టేకోవర్ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించినప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇందుకు కొన్ని కఠిన నిబంధనలు పెడుతోంది. ఢిల్లీ, బెంగళూరు మెట్రో తరహాలోనే హైదరాబాద్ మెట్రోను కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 50:50 జాయింట్ వెంచర్ మోడల్‌లోకి మార్చాలని కేంద్రం సూచిస్తోంది. ఈ వ్యూహాత్మక మార్పుకు అంగీకరిస్తే కేంద్రం నుండి నిధుల లభ్యత సులువవుతుంది కానీ, పూర్తి నియంత్రణ రాష్ట్ర ప్రభుత్వ చేతుల్లో ఉండదు. ఫేజ్-1 టేకోవర్ వివాదం ఒక కొలిక్కి రాకపోతే, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణ పనులపై ఆ ప్రభావం పడక తప్పదు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రూట్, నాగోల్-ఎల్బీనగర్ కనెక్టివిటీ, శేరిలింగంపల్లి కారిడార్ల విస్తరణకు వందల కోట్లు అవసరమవుతాయి. పాత లయబిలిటీస్ ఎవరు తీర్చాలనే స్పష్టత లేకపోతే, అంతర్జాతీయ బ్యాంకులైన జైకా , ఏడీబీ ల నుండి కొత్త ప్రాజెక్టులకు రుణాలు రావడం కష్టతరంగా మారుతుంది. ప్రస్తుతానికైతే హైదరాబాద్ మెట్రో భవితవ్యం పూర్తిగా ఎస్‌బీఐ క్యాప్స్ ఇవ్వబోయే ఫైనాన్షియల్ అసెస్‌మెంట్ నివేదికపైనే ఆధారపడి ఉంది. ఎల్అండ్‌టీ ఆశిస్తున్న కమర్షియల్ సెటిల్‌మెంట్‌కు, రాష్ట్ర ప్రభుత్వం భరించగలిగే బడ్జెట్ పరిమితులకు మధ్య ఎస్‌బీఐ క్యాప్స్ ఎలాంటి రాజీ ఫార్ములాను ప్రతిపాదిస్తుందనేది ఇక్కడ అత్యంత కీలకం.



# సెంటిమెంట్ విఫల వ్యూహం..

## జనం లైట్ తీసుకుంటున్నారా?

హైదరాబాద్, జూన్ 27, (న్యూస్ పల్స్)తెలంగాణ రాజకీయ చిత్రపటంపై సరికొత్త వ్యూహాలు, సమీకరణాలు ఆసక్తికర చర్చకు దారితీస్తున్నాయి. తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇటీవలి కాలంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని చేస్తున్న విమర్శలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. తెలంగాణ ప్రాంతీయవాదాన్ని పవన్ అవమానించారంటూ ఆయనపై దేశద్రోహం కేసులు పెట్టాలనే డిమాండ్ల వరకు కవిత వెళ్లడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత ప్రస్తుతం తన రాజకీయ అస్తిత్వాన్ని, కొత్త పార్టీ ఉనికిని చాటుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ సెంటిమెంట్‌ను మళ్లీ రగిల్చడం ద్వారా ప్రజాదరణ పొందవచ్చని ఆమె భావిస్తున్నారు. ఇందులో భాగంగానే పొరుగు రాష్ట్ర నేత అయిన పవన్ కల్యాణ్ హైదరాబాద్‌లో, ఢిల్లీ లో చేసిన కొన్ని వ్యాఖ్యలను ఆమె తనకు అనుకూలంగా మలచుకోవాలని చూస్తున్నారు. తెలంగాణవాదులను, ప్రాంతీయ అస్తిత్వాన్ని పవన్ కించపరిచారనే భావనను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా స్థానిక సెంటిమెంట్‌ను క్యాష్ చేసుకోవాలనేది ఆమె అసలు స్కెచ్ .రాజకీయాల్లో ఒక పాపులర్ స్ట్రాటజీ ఉంది.. పెద్ద ఇమేజ్ ఉన్న నాయకుడిని లేదా సెలబ్రిటీని టార్గెట్ చేయడం ద్వారా చాలా తక్కువ సమయంలోనే వార్తల్లో నిలవవచ్చు. కవిత ప్రస్తుతం సరిగ్గా ఇదే ఫార్ములాను వాడుతున్నట్లు కనిపిస్తోంది. నిజానికి ఆమె ప్రధానంగా ఫైట్ చేయాల్సింది అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తో లేదా తన పాత ఓటు బ్యాంక్ కలిగిన బీఆర్ఎస్‌తో. కానీ వారిని వదిలి, ఏపీలో తిరుగులేని పవర్‌తో దూసుకుపోతున్న పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేయడం ద్వారా.. ఏమి సాధిస్తారన్నది ప్రశ్న. కవిత ఎంతగా విమర్శలు గుప్పిస్తున్నా.. క్షేత్రస్థాయిలో ఉన్న అసలు వాస్తవం ఏమిటంటే తెలంగాణలో జనసేన రాజకీయ ప్రభావం దాదాపు శూన్యం. గత ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకుని కొన్ని స్థానాల్లో పోటీ చేసినప్పటికీ, కనీసం డిపాజిట్లు కూడా దక్కించుకోలేకపోయింది. అటు ఆంధ్రప్రదేశ్‌లో కూటమి సక్సెస్ తర్వాత హైదరాబాద్‌లోని మణికొండలో జనసేన సరికొత్త ఆఫీసును ప్రారంభించినప్పటికీ, అది ఇంకా ఇక్కడ పూర్తిస్థాయి రాజకీయ శక్తిగా ఎదగలేదు. అంతగా ప్రభావం లేని పార్టీ అధినేతను ఉద్దేశించి రోజూ ప్రెస్ మీట్లు పెట్టడం వల్ల, కవిత తన స్థాయిని తగ్గించుకోవడమే కాకుండా.. అనవసరంగా జనసేనకు ఇక్కడ మైలేజ్ ఇస్తున్నారనే టాక్ వినిపిస్తోందిపవన్ కల్యాణ్ ఏదో అన్నారని, దాని చుట్టూ దేశద్రోహం కేసుల వరకు వెళ్లడం క్షేత్రస్థాయిలో ప్రజలను పెద్దగా ఆకట్టుకోవడం లేదు. తెలంగాణ సమాజం ప్రస్తుతం నిరుద్యోగం, రైతుల రుణమాఫీ, స్థానిక సమస్యలు, కాంగ్రెస్ పాలన వంటి అంశాలపై చర్చించుకుంటోంది. అంతే తప్ప ఏపీ నేత తెలంగాణ గురించి ఏం మాట్లాడారనే అంశంపై సామాన్యులకు పెద్దగా ఆసక్తి లేదు. ఫలితంగా కవిత చేస్తున్న ఈ విమర్శలు సోషల్ మీడియాలో ట్రోల్స్, కౌంటర్ అటాక్స్‌కు పరిమితం అవుతున్నాయి తప్ప.. ఓటర్ల మధ్య ఒక సీరియస్ చర్చకు దారితీయడం లేదు.ఒక కొత్త ప్రాంతీయ పార్టీగా తెలంగాణ రక్షణ సేన ప్రజల్లోకి వెళ్లాలంటే కేవలం డైవర్షన్ పాలిటిక్స్ లేదా పొరుగు రాష్ట్ర నేతలపై విమర్శలు సరిపోవని రాజకీయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణలోని గూడాలలో, పల్లెల్లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై లేదా స్థానిక సమస్యలపై పోరాడితేనే కవితకు మైలేజ్ వస్తుంది. లేదంటే పవన్‌ను టార్గెట్ చేసే ఈ వ్యూహం కేవలం డిబేట్లకే పరిమితమై, రాజకీయంగా ఆమెకు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చకపోవచ్చు.

## రైతులకు ధాన్యం నగదు ఎప్పుడు

మహబూబ్ నగర్, జూన్ 27, (న్యూస్ పల్స్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన భాగంగా, రైతులకు లబ్ధి చేకూర్చాలని లక్ష్యంతో ఒక ప్రక్క ఐకెపి కేంద్రాలు, మరొక పక్క సొసైటీ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి, సకాలంలో డబ్బులు అందించి రైతులకు లబ్ధి చేకూరాలని లక్ష్యంతో కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేశారు. ధాన్యం రైతు కొనుగోలు కేంద్రాల్లో పోసిన నాటి నుండి నేటి వరకు అనేక విధాలుగా కష్టపడి కాంటాలు పెట్టి, లారీలలో లోడ్ చేసి, మిల్లులో దిగుమతి చేశారు. నెల లు గడిచిన ధాన్యం నగదు రాకపోవడంతో రైతులు అనేక బాధలు పడుతున్నారు.మండలం లో మొత్తం 17 ఐకెపి కేంద్రాలు, 11 సహకార సొసైటీల ద్వారా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ధాన్యం అమ్మకాలు చేశారు. దీనిలో 17 ఐకెపి కేంద్రాల ద్వారా 2,60,780 క్వింటాల ధాన్యా న్ని సుమారు 3785 మంది రైతుల ద్వారా మిల్లులలో కొనుగోలు చేశారు. తుంగతుర్తి రైతు సేవ సహకార సొసైటీ 11 సెంటర్ల ద్వారా సుమారు, 3000 మంది రైతుల గాను, 500 రైతుల పైచిలుకు ధాన్యం బిల్లుల కోసం మిల్లుల చుట్టూ తిరుగుతున్నామని, సొసైటీ అధికారి పేర్కొన్నారు.ఐకెపి సెంటర్ల ద్వారా ప్రస్తుతం 3000 మందికి రైతులకు ధాన్యం అమ్మకాలపై డబ్బులు అందించినట్లు ఐకెపి ఎపిఎం యాదమ్మ తెలిపారు. 785 మంది రైతులకు, నెల రోజులు గడిచినప్పటికీ, నేటికి నగదు అందలేదని, అకౌంట్లో బిల్లులు పడలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం సీజన్ స్టార్ట్ అయినప్పటికీ, ఒక ప్రక్క విత్తనాలు మరొక ప్రక్క యూరియా, డిఏపి అవసరాలు ఉండగా, సమయానికి ప్రభుత్వం డబ్బులు పంపిణీ చేయలేదని, మాకు అప్పు కూడా పుడుతలేదని వివిధ గ్రామాల రైతులు ఆవేదన చెందుతున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి, సంబంధిత ఐకెపి సొసైటీ యాజమాన్యాలతో మాట్లాడి బిల్లులు వేగవంతంగా చేసి డబ్బులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు, మేధావులు, వివిధ పార్టీ నాయకులు కోరుతున్నారు.రైతు సేవ సహకార సొసైటీ ద్వారా సెంటర్ లో ధాన్యం పోసి అమ్మకం చేసి, రెండు నెలలు గడుస్తున్న నేటి వరకు కూడా నాకు డబ్బులు రాలేదు. దీనితో విత్తనాలు ,యూరియా కొనాలంటే ఇబ్బందికరంగా ఉంది. తక్షణమే అధికారులు స్పందించి, ధాన్యం బిల్లు వచ్చే విధంగా చూడాలి.ప్రస్తుతం ఈ సీజన్లో 2,60,000 785 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశాము. సుమారు 3785 మంది రైతులకు గాను 3000 రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగాయి. ఇంకా సుమారు 785 మంది రైతులకు నగదు రావాల్సి ఉంది. ఈ చెల్లింపులకు అవసరమైన అన్ని పనులను సిబ్బందితో ఆన్ లైన్ లో ఇప్పటికే పూర్తి చేయించాం. నగదును తొందరగా ఇప్పించేందుకు కృషి చేస్తున్నాము.

## హస్మత్ పేటలో హైడ్రా కూల్చివేతలు

హైదరాబాద్,ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోని హస్మత్ పెట్ సర్వే నెంబర్ 1 చత్రిగడ్డలో ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు తొలగిస్తున్నారు. గత కొంతకాలంగా ప్రభుత్వ పురావస్తు శాఖకు చెందిన ఈ భూమి కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నట్లు ఫిర్యాదులు వెల్లువెత్తడంతో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ చర్యలకు ఉపక్రమించిన హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. స్థానిక పోలీసులతో కలిసి హైడ్రా సిబ్బంది జెసిబి ల సహాయంతో కూల్చివేతలు ప్రారంభించారు. 10 ఎకరాలకు పైగా ఉన్న ఈ ప్రభుత్వ భూమిని అక్రమార్కులు కబ్జా చేసి నోటరీ ప్లాట్ల పేరుతో విక్రయాలు చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పహారా ఏర్పాటు చేసి అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాల తొలగింపు పూర్తయిన వెంటనే కంచె ఏర్పాటు చేసి ఈ భూమిని హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకోనున్నారు. ప్రభుత్వ స్థలాలు చెరువులను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హైడ్రాధికారులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి ప్రభుత్వ స్థలమని ప్రభుత్వ నోటీస్ పెట్టి ట్రెస్పాస్ బోర్డు ఏర్పాటు చేశారు. బాధితులు ఎంత వేడుకున్న ఆర్డీవో ఆఫీస్ వెళ్లి కలవండని అధికారులు చెప్పడంతో, ఏమి చేయాలో తెలియక బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వానా కాల్ వచ్చేస్తోంది... వంటా వార్పు ఎలా

నల్గొండ, జూన్ 27, (న్యూస్ పల్స్)ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి ఏండ్లు గడుస్తున్నా ఇప్పటికీ కిచెన్ షెడ్లు నిర్మించలేదు. దీంతో మండల వ్యాప్తంగా అనేక పాఠశాలల్లో చెట్ల కింద వంట చేస్తున్నారు. మండల వ్యాప్తంగా 57 ప్రభుత్వ విద్యాలయాలు ఉండగా అం దులో 4,000 వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెట్టడానికి అవసరమైన మౌలిక వసతులు అనేక పాఠశాలలో ఇప్పటివరకు కల్పించలేదని విద్యార్థుల తల్లిదండ్రులు, వంట వండి పెట్టే ఏజెన్సీ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక పాఠశాలల్లో నీటి వసతి లేదని, చాలా చోట్ల కిచెన్ షెడ్లు లేవని , దీనితో పాఠశాలల ఆవరణలో వరండాలు, చెట్ల కింద వంట చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు.స్మార్ట్ క్లాస్‌రూమ్స్ గురించి మాట్లాడుతున్న ఈ రోజుల్లో, ఇంకా వేలాది ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారుల మధ్యాహ్న భోజనం చెట్ల కిందే వండుతున్నారు. వర్షం వస్తే వంట ఆగిపోతుంది.. పిల్లలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.చాలాచోట్ల నీటి వసతి లేని చోట వ్యవసాయ బావుల నుండి, సమీపంలోని ఇండ్ల నుండి నీళ్లు తెచ్చుకుంటున్నారు. వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడు వంటకి పెద్దగా ఇబ్బంది లేనప్పటికీ వర్షాకాలంలో తాము వంట చేయడానికి తీవ్ర అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. మధ్యాహ్న భోజనం వండి పెట్టడానికి అవసరమైన వంట చెరుకు నిల్వ చేయడం, సామాగ్రి నిలువ చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలు కురిసే జులై, ఆగస్టు నెలలో వంట చేయడం తమకు పెద్ద తంటగా మారిందని వాపోతున్నారు.ఇక అధిక సంఖ్యలో విద్యార్థులు చదువుతున్న హైస్కూళ్ళు, కొన్ని ప్రాథమిక పాఠశాలలో కిచెన్ షెడ్లు, డైనింగ్ హాళ్లు లేకపోవడంతో విద్యార్థులు భోజనం చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. వందల మంది విద్యార్థులు ఒకేసారి భోజనం చేయడానికి అనువైన వసతి లేక తరగతి గదుల్లో, పాఠశాల ఆవరణ చెట్ల కింద భోజనం చేస్తున్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో డైనింగ్ హాళ్లను నిర్మించాలని గత ప్రభుత్వం నిర్ణయించగా చాలా చోట్ల పనులు చేపట్టి అసంపూర్తిగా వదిలేశారు.ఇక ఇదే తరహాలో జాతీయ గ్రామీణ ఉ పాధి హామీ పథకంలో కిచెన్ షెడ్ నిర్మాణం ప్రారంభించినప్పటికీ చాలా చోట్ల నిర్మించలేదు. దీనితో ఈ విద్యా సంవత్సరంలో కూడా పాత పద్ధతిలో చెట్ల కింద వంట చేయాల్సిన పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రతి పాఠశాలలో కిచెన్ షెడ్డు, డైనింగ్ హాల్ నిర్మించి, నీటి వసతి కల్పించాలని కోరుతున్నారు.కేసముద్రం మండలంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ షెడ్లు, డైనింగ్ హాళ్లు లేక మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ ఇబ్బందిగా మారింది. వర్షాకాలంలో వంట సిబ్బంది చెట్ల కింద వంట చేయాల్సి వస్తుండగా, విద్యార్థులు తరగతి గదుల్లో లేదా ఆవరణలో భోజనం చేస్తున్నారు. నీటి వసతి లేకపోవడం సమస్యను మరింత పెంచుతోంది.

## 15 ఏళ్ల సమస్యకు మంత్రి పరిష్కారం

కరీంనగర్, జూన్ 27, (న్యూస్ పల్స్)బస్సు సౌకర్యం లేని గ్రామాలకు కొత్త సర్వీసు ప్రారంభించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ చూపించారు. దీంతో ఆ మార్గంలోని గ్రామాలు.. గత 15 ఏళ్లుగా బస్సు కోసం చూస్తున్న ఎదురుచూపులు ఫలించాయి. దీంతో వారు మంత్రి అడ్లూరికి ధన్యవాదాలు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా తమ మార్గంలో బస్సు నడపాలని పలు గ్రామాల ప్రజలు కోరినా.. ఎవరూ పట్టించుకోలేదని మంత్రి అడ్లూరి తమ గోడు విని స్పందించారని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుత యుగంలో ప్రజల జీవనశైలి శరవేగంగా మారిపోతున్నా.. కొన్ని మారుమూల ప్రాంతాలు మాత్రం వెనకబడిపోతూనే ఉన్నాయి. ఇప్పటికీ దేశంలోని కొన్ని ప్రాంతాలకు కరెంటు, రోడ్లు, తాగునీరు, బస్సు సౌకర్యం లేకపోవడం తీవ్ర ప్రశ్నలకు దారితీస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే అలాంటి గ్రామాలకు మౌలిక వసతుల కల్పన జరిగితే.. ఆ జనాల్లో వచ్చే ఆనందాలే వేరు. ఇలా కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్న వారి దీనస్థితిని చూసి రాజకీయ నాయకులు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, సెలబ్రిటీలు రంగంలోకి దిగి.. వారి సమస్యలను పరిష్కరిస్తున్న సంఘటనలు చూస్తూనే ఉన్నాం. తాజాగా బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.. బస్సు సర్వీసు ఏర్పాటు చేసి వారి మోహాల్లో చిరునవ్వులు చిందేలా చేశారు.జగిత్యాల జిల్లా కేంద్రం నుంచి వెల్గటూర్ మండల కేంద్రానికి 15 ఏళ్ల తర్వాత ఆర్టీసీ బస్సును పునరుద్ధరించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో వారికి బస్సు సౌకర్యం వచ్చింది. ఈ బస్సు సర్వీసు జగిత్యాల నుంచి ప్రారంభమై.. వయా గొల్లపల్లి, చిల్వకోడూర్, అబ్బాపూర్ మీదుగా వెల్గటూర్ వరకు గతంలో నడిచేది. కానీ ఆ బస్సు సర్వీసును రద్దు చేయడంతో ఆ మార్గంలో ఉండే గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలోనే తమకు తిరిగి బస్సు సౌకర్యం కల్పించాలని.. గత 15 ఏళ్లుగా ఎంతోమందికి విజ్ఞప్తులు, వినతులు పెట్టుకున్నారు.ఈ క్రమంలోనే ఆయా గ్రామాల ప్రజలు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను కోరగా ఆయన ప్రత్యేక చొరవ తీసుకొని వారికి తిరిగి బస్సు సౌకర్యం కల్పించారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం రోజున అబ్బాపూర్ గ్రామంలో కొత్త బస్సు సర్వీసును మంత్రి అడ్లూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అడ్లూరి.. బస్సు సౌకర్యం కోసం గ్రామస్థులు చాలాసార్లు తనకు విజ్ఞప్తి చేశారని గుర్తు చేసుకున్నారు. ఆయా గ్రామాల ప్రజల కోరిక మేరకు బస్సు సౌకర్యాన్ని తిరిగి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. స్థానిక గ్రామాల ప్రజలు ఈ బస్సు సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.అదే సమయంలో అబ్బాపూర్ గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను కూడా మంత్రి అడ్లూరి ప్రారంభించారు. అదే సమయంలో ఆ గ్రామంలో మూతబడిన పాఠశాల తిరిగి పునరుద్ధరించగా.. దాన్ని కూడా మంత్రి ప్రారంభించారు. ఇక ఆ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించేందుకు తాను ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా గ్రామస్థులు కృషి చేయాలని హితవు పలికారు.

## జ్యువెలరీ షోరూమ్ లో రౌడీల వీరంగం

హైదరాబాద్,బంజారాహిల్స్ జ్యువెలరీ షోరూమ్లో రౌడీ షీటర్ వీరంగనీ సృష్టించాడు. బెదిరింపులకు పాల్పడి డబ్బులు డిమాండ్ చేసాడు. పోలీసులు అలీమ్, యూనస్ అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసారు. రోడ్ నం.10లోని శ్రీ సాయి జగదాంబ పెరల్స్ అండ్ జ్యువెలర్స్ షోరూమ్లో ఘటన జరిగింది. మద్యం మత్తులో వచ్చి మేనేజర్ను బెదిరించారని ఫిర్యాదు. మేనేజర్ ను కత్తితో బెదిరించి లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారని ఫిర్యాదు లో పేర్కొన్నారు. నెక్స్ట్ టైమ్ వచ్చినప్పుడు డబ్బు రెడీ గా ఉంచాలని బెదిరింపులకు గురిచేసారు. తనకు, సిబ్బందికి ప్రాణహాని ఉందని, తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారని మేనేజర్ పంకజ్ బండ్గర్ ఫిర్యాదు చేసాడు.

# మల్లేపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం అక్రమాలపై 11 మందిపై కేసు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి ,:మంథని మండలం మల్లేపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అక్రమాల వ్యవహారా న్ని జిల్లా యంత్రాంగం అత్యంత తీవ్రంగా పరిగణి స్తోందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ సప్లైస్ శాఖ తనిఖీ నివేదికలు, పంచనామా, సంబంధిత అధికారుల నివేదికల ఆధారంగా



ప్రాథమి క వ్యవసాయ సహకార సంఘం అధికారులు మంథని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, 11 మందిపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రాథమిక విచారణ లో ట్యాబ్ ఆపరేటర్ నకిలీ ట్రక్ చిట్లు సృష్టించడం, కొను గోలు రికార్డుల్లో అక్రమ నమోదులు చేయడం, స్టాఫ్ అసిస్టెంట్ అక్రమ ధాన్యం రవాణాకు సహకరించడం, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి ప్రమేయంతో కుట్రపూరితంగా వ్యవహరించినట్లు గుర్తించిన ట్లు తెలిపారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న 11 మందిపై కేసు నమోదు చేయడంతో పాటు, దర్యాప్తులో మరెవరి ప్రమేయం వెలుగులోకి వచ్చినా వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తనిఖీల్లో మూడు లారీల్లో తరలిస్తున్న 2,213 బస్తాలు, సుమారు 885.20 క్వింటాళ్ల ధాన్యాన్ని స్వాధీ నం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే ఎనిమిది నకిలీ ట్రక్ చిట్ల ద్వారా 5,421 బస్తాలు 2,168.40 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు రికార్డుల్లో అక్రమంగా నమోదు చేసినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు పేర్కొన్నారు. రైతుల శ్రమను దోపిడీ చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించ బోమని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పూర్తి పారదర్శకత ను పాటించేలా అన్ని కొనుగో లు కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యల తో పాటు శాఖాపరమై న చర్యలు కూడా తప్పవని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.

# డబుల్ ఓటు వద్దు.. సింగిల్ ఓటే ముద్దు.

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**
**రెండు చోట్ల ఓటు ఉండటం నేరం..**
**సర్ ప్రక్రియకు ప్రతి ఓటరు సహకరించాలి.**
**రాజకీయ స్వార్థం కోసం ఇతర ప్రాంతాల ఓటర్ల నమోదు ప్రజాస్వామ్యానికి విఘాతం.**

డబుల్ ఓటు వద్దు.. సింగిల్ ఓటే ముద్దు అని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఆయన స్వగృహానికి శనివారం నందిగామ మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన బీఎల్ఓ బుచ్చమ్మ, నోముల వెంకటదాస్, సూపర్వైజర్ ఎన్. పద్మ, బీఎల్ఏ శ్రీశైలం తదితరులు వెళ్లి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు కుటుంబ సభ్యులకు ఎన్యూమరేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా అధికారులు వారిని కలిసి మాట్లాడారు.ఆ తర్వాత షాద్ నగర్ నియోజకవర్గంలో బతితీ సర్వే ఎలా జరుగుతుందో స్వయంగా పరిశీలించారు. అనంతరం ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఒకే ఓటు మాత్రమే ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రెండు చోట్ల ఓట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. ఇది ప్రభుత్వ నిబంధనల ప్రకారమేనని పేర్కొన్నారు. ప్రతి ఓటరు తన ఓటుకు తానే బాధ్యుడని, అనవసరంగా ఒక ఊరిలో ఒక ఓటు, తాను నివసించే మరో ప్రాంతంలో ఇంకో ఓటు నమోదు చేసుకోవడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో ఉపాధి, జీవనోపాధి కోసం బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, ఝార్ఖండ్, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి అనేక మంది వలస వచ్చి పరిశ్రమలు, ఇతర రంగాల్లో పనిచేస్తూ జీవిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అలాంటి వారు తమ స్వస్థలంలో ఒక ఓటు, ఇక్కడ మరో ఓటు కలిగి ఉండటం పూర్తిగా నేరమని హెచ్చరించారు. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో సర్ కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రతి ఓటరు తన ఓటును సరైన ప్రాంతంలో నమోదు చేసుకునేలా అధికారులకు సహకరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎవరైనా తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## రాయిదుర్గం లో ల్యాప్ టాప్ చోరీలకు పాల్పడుతున్న ఓ దొంగ అరెస్ట్

ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనం ఓ యువకుడిని వరుస దొంగతనాల బాట పట్టించింది. అప్పులు తీర్చుకునేందుకు ల్యాప్‌టాప్‌లను చోరీ చేస్తున్న నిందితుడిని రాయదుర్గం పోలీసులు అరెస్టు చేశారు. కేసును సాంకేతిక ఆధారాలతో ఛేదించి విలువైన ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు.రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ల్యాప్‌టాప్ చోరీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. చిత్తూరు జిల్లా రొంపిచర్లకు చెందిన 23 ఏళ్ల నాగిశెట్టి జశ్వంత్‌ను అరెస్టు చేశారు. మాజీ అమెజాన్ ఉద్యోగిగా పనిచేసిన జశ్వంత్‌కు ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనం ఉండటంతో సుమారు రెండు లక్షల రూపాయల అప్పులు అయినట్లు విచారణలో వెల్లడైంది.ఆ అప్పులు తీర్చేందుకు గత ఆరు నెలలుగా రాయదుర్గం పరిసర ప్రాంతాల్లో ల్యాప్‌టాప్ చోరీలకు పాల్పడినట్లు నిందితుడు అంగీకరించాడు. జూన్ 22న ఖాజాగూడలోని ఎంఆర్ గ్రాండ్ హాస్టల్‌లో మూడు ల్యాప్‌టాప్‌లు చోరీకి గురికాగా, నమోదైన కేసు దర్యాప్తులో పోలీసులు సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని గుర్తించి జూన్ 26న అదుపులోకి తీసుకున్నారు. గత ఐదు నెలల్లో మొత్తం ఎనిమిది ల్యాప్‌టాప్‌లను దొంగిలించినట్లు విచారణలో తేలింది. వాటిలో నాలుగు ల్యాప్‌టాప్‌లను క్యాషిఫై యాప్ ద్వారా విక్రయించగా, మరో నాలుగు ల్యాప్‌టాప్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.2.50 లక్షలు. నిందితుడిపై రాయదుర్గంలో నాలుగు, మాదాపూర్‌లో ఒకటి కలిపి మొత్తం ఐదు చోరీ కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.

# పాలమూరుకు బ్రహ్మోస్ యూనిట్

మహబూబ్ నగర్, జూన్ 27(న్యూస్ పల్స్)పాలమూరు జిల్లాకు ప్రతిష్టాత్మక బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ రానుందనే ఆశలు మళ్లీ చిగురిస్తున్నాయి. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో భేటీలో ఈ అంశం చర్చకు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం మిస్సైల్ యూనిట్ ఏర్పాటుకు సానుకూలంగా ఉండడంతో మరోసారి ఆసక్తికరంగా మారింది. ప్రతిపాదిత ప్రాంతంపై త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. గతేడాది జూన్ 18న సీఎం రేవంత్ రెడ్డితో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధులు సమావేశమయ్యారు.తెలంగాణ ప్రాంతంలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ ను విస్తరించాలని సంస్థ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్ ? బెంగళూరు మధ్యలో మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర మండలంలో అవసరమైన ప్రభుత్వ స్థలం ఉందని వివరించారు. సీఎం వినతికి స్పందించిన ప్రతినిధులు ఆ తర్వాత మూడురోజుల్లోనే స్థల పరిశీలన చేసి నివేదిక రూపొందించారు.వాస్తవంగా మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని బస్వాయ్ పల్లి, చౌదర్ పల్లి గ్రామాల మధ్య సుమారు 400 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉంది. బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్, అనుబంధ సంస్థలకు అనుకూలంగా ఉంటుంది. ఔఉ 44, ఔఉ 167 కు మధ్యలో ఉన్న ప్రాంతం కావడంతో రవాణా సౌకర్యాలతో ఇబ్బందులు లేవు. అలాగే శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సుమారు 100కిలో మీటర్ల దూరంలోనే ఉంది. గతేడాది స్థల పరిశీలన చేసిన అధికారులు పలు సూచనలు చేసినట్లు సమాచారం. మిగతా ప్రాంతాల్లోనూ స్థల అన్వేషణ చేసినా ఆఖీఆఏ బృందం పాలమూరు జిల్లా వైపే మొగ్గు చూపుతున్నట్లు టాక్ వినిపిస్తోంది.ఇక బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటు మరోసారి చర్చకు రావడంతో చౌదర్ పల్లి, బస్వాయిపల్లి గ్రామస్థుల్లో ఆశలు పెరిగాయి. దేశ రక్షణలో కీలకంగా మారిన మిస్సైల్ తయారీ తమ ప్రాంతంలో తయారు కావడాన్ని గర్వంగా ఫీల్ అవుతామంటున్నారు. అన్ని సౌకర్యాలు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో కచ్చితంగా ఈ బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు, ప్రాంత అభివృద్ధికి అవకాశం లభిస్తుందని చెబుతున్నారు.త్వరలోనే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ ఏర్పాటు విషయంలో కేంద్రం అనుమతి వస్తుందని అందరూ ఆశగా ఎదురు చూస్తున్నారు. అనుమతి వస్తే దేశ రక్షణ వ్యవస్థలో పాలమూరు ఖ్యాతి ఇమిడిపోనుంది.

# రైతుల పక్షపాతికి భూ నిర్వాసితుల గోస కనిపిస్తలేదా

**- బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష**



పెద్దపల్లి , రైతుల పక్షపాతిగా చెప్పుకునే ఎమ్మెల్యే విజయ రమణ రావుకు భూ నిర్వాసితుల గోస కనిపిస్తలేదా అంటూ బీ ఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె మండలంని పెద్దకల్వల గ్రామం వద్ద ప్రతిపాదిత బైపాస్ రోడ్డు నిర్మాణం పనులను రైతులు అడ్డుకోవడం ఇప్పుడు తీవ్ర వివాదాస్పదంగా మారింది. అధికారులు రైతులను సంప్రదించకుండా,ఏకపక్షంగా వ్యవసాయ భూముల్లో మార్కింగ్‌లు వేయడాన్ని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష తీవ్రంగా ఖండించారు. ఆందోళన చేస్తున్న భూ నిర్వాసిత రైతులకు ఆమె సంఘీభావం ప్రకటించారు. గతంలో గ్రామ ప్రజాప్రతినిధికి చెందిన స్థలానికి సమీపంగా బైపాస్ రోడ్డు ఉండాలని నిర్ణయించిన ప్పటికీ,తాజాగా ప్రణాళికను మార్చి, చిన్న, సన్నకారు రైతుల సారవంత మైన వ్యవసాయ భూముల మీదుగా రోడ్డును మళ్లించడం వెనుక పెద్ద కుట్ర ఉందని దాసరి ఉష ఆరోపించారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా, హడావుడిగా ఎర్రజెండాలు పాతడం వెనుక అధికార పార్టీ నేతల స్వార్థం దాగి ఉందని ఆమె మండిప డ్డారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ రైతుల పొట్ట కొట్టి,వారి భూములను లాక్కోవాలని చూడటం దుర్మార్గమని,ఒక రైతుకు మూడు ఎకరాల వరకు భూమి పోయే పరిస్థితి ఉంటే, ఆ కుటుంబాలు రోడ్డున పడతాయని, దాదాపు 15 ఎకరాల సారవంతమైన భూమి ఈ సర్వే వల్ల నాశనమవుతోంది. కొందరు బడా వ్యక్తుల అక్రమ కట్టడాలను కాపాడటం కోసమే పేద రైతుల భూములను బలి ఇస్తారా అంటూ ప్రశ్నించారు. భూ రికార్డులను సమగ్రంగా పరిశీలించకుండా,రైతుల అనుమతి లేకుండా చేసే సర్వేలను వెంటనే నిలిపివేయాలన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి, భూ నిర్వాసిత రైతులకు తగిన న్యాయం చేయాలని కోరారు. రైతుల సమస్యను పట్టించు కోకుండా,బలవంతంగా భూసేకరణకు ప్రయత్నిస్తే రైతుల సమస్య పరిష్కారమ య్యే వరకు వారి పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తామని, అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆమె స్పష్టం చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి:

**సర్పంచ్ మామిడాల లలిత రాజేశం**
**రాజీవ్‌నగర్ గ్రామంలో ఇంటింటి సర్ ఓటరు సర్వేప్రజాక్రాంతి;**



తాండూర్,ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ సర్ కార్యక్రమంలో భాగంగా శనివారం రాజీవ్‌నగర్ గ్రామంలో ఇంటింటి ఓటరు సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మామిడాల లలిత రాజేశం మాట్లాడుతూ,ఓటు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు. అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలి. ఇప్పటికే ఓటరు జాబితాలో ఉన్నవారు తమ వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలి. ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ కార్యక్రమానికి సహకరించి, సరైన ఓటరు జాబితా తయారీలో భాగస్వాములు కావాలి అని అన్నారు.అనంతరం బిఎల్ఓ ఎన్. రజిత, బిఎల్ఏ సీహెచ్. నరేష్, ఉప సర్పంచ్ కాపర్తి సుభాష్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, వార్డు సభ్యులు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పేర్ల చేర్పు, తొలగింపు, సవరణలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## కుర్మవాడలో రూ.21.50 లక్షల సీసీ రోడ్డు, పైప్ డ్రైన్ పనులకు శంకుస్థాపన

కరీంనగర్ ,కరీంనగర్ నగరపాలక సంస్థ 48వ డివిజన్ కుర్మవాడలో రూ.21.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, పైప్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. మున్సిపల్ సాధారణ నిధులతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా నగరంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వారు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కర్రె పద్మ-అనిల్, 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి-ప్రకాష్, 47వ డివిజన్ కార్పొరేటర్ గాజ రామ-శివరాం, 22వ డివిజన్ కార్పొరేటర్ బండ రమణారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో హైడ్రా యాక్షన్.. అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం



హైదరాబాద్, జూన్ 27 : హైదరాబాద్‌లోని అల్వాల్ పోలీసుస్టేషన్ పరిధిలో హైడ్రా అధికారులు భారీ కూల్చివేతలు చేపట్టారు. హస్మత్‌పేట్ ప్రాంతంలోని సర్వే నంబర్-1 చత్రిగడ్డ వద్ద అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు రంగంలోకి దిగారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను గుర్తించిన హైడ్రా బృందం, భారీ యంత్రాల సహాయంతో వాటి తొలగింపు ప్రక్రియను ప్రారంభించింది.కూల్చివేతల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ సంఖ్యలో పోలీసులు, డీఆర్ఎఫ్, ఎస్ఓటీ సిబ్బందిని మోహరించారు. నాలుగు వైపులా భద్రతా వలయం ఏర్పాటు చేసి అధికారులు కూల్చివేతలను కొనసాగిస్తున్నారు. కూల్చివేతల ప్రాంతానికి సాధారణ ప్రజలను, ఇతర వ్యక్తులను అనుమతించకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.అన్యాక్రాంతమైన సుమారు 108 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు హైడ్రా అధికారులు తెలిపారు. ప్రభుత్వ స్థలాన్ని కొందరు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో పాటు విక్రయాలు కూడా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ భూకబ్జా వ్యవహారంలో కొందరు మాజీ ప్రజాప్రతినిధులు, ప్రస్తుత ప్రజాప్రతినిధుల ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ కాలేదు. సంబంధిత అంశాలపై విచారణ కొనసాగుతోందని అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు, ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన స్థలాల పరిరక్షణలో భాగంగా అక్రమ ఆక్రమణలపై హైడ్రా కఠిన చర్యలు కొనసాగిస్తోందని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం కూల్చివేతల ప్రక్రియ కొనసాగుతుండగా, మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఈవీ.. రయ్ రయ్.. గ్రేటర్‌లో అన్ని రూట్లలో ఎలక్ట్రిక్ బస్సులు

### డిసెంబర్ నాటికి మరో 500 లక్ష్యంగా ఆర్టీసీ ప్రణాళికలు

### 240 డీజిల్ బస్సులకు రెట్రోఫిట్టింగ్

### వచ్చే రెండేళ్లలో 2,800 బస్సులు



హైదరాబాద్ సిటీ: గ్రేటర్‌లో ఎలక్ట్రిక్ బస్సులు క్రమంగా పెంచుకునే దిశగా ఆర్టీసీ ప్రయత్నాలు చేస్తున్నది. గ్రేటర్‌జోన్‌లో ప్రస్తుతం 500 ఈవీ బస్సులు నడుపుతున్న ఆర్టీసీ ఈ ఏడాది డిసెంబరు నాటికి మరో 500 బస్సులు తీసుకొచ్చే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 240 డీజిల్ బస్సులను రెట్రో ఫిట్టింగ్‌తో ఎలక్ట్రిక్‌గా మార్చుతున్నది. గ్రేటర్ జోన్‌లో రెండేళ్లలో 2800 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తీసుకురానున్నది. గ్రేటర్‌జోన్‌లో అన్నీ రూట్లలో ఈవీ బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.ప్రధానంగా లింగంపల్లి- మెహిదీపట్నం, హయత్‌నగర్- లింగంపల్లి, సికింద్రాబాద్-కొండాపూర్, సికింద్రాబాద్- పటాన్‌చెరు, కోఠి- పటాన్‌చెరు, ఎన్‌జీవో కాలనీ- మెహిదీపట్నం, సికింద్రాబాద్- మణికొండ, లింగంపల్లి- కోఠితో పాటు ప్రధానరూట్లలో ఈవీ బస్సులు నడుపుతున్నారు. మియాపూర్ - శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు 22, సికింద్రాబాద్ - ఎయిర్‌పోర్ట్‌కు 40 ఈవీ బస్సులు రోజూ నడుపుతున్నారు. ఎలక్ట్రిక్ బస్సుల ఎర్నింగ్ పర్ కిలోమీటర్ (ఈపీకే) 65-70 శాతంగా ఉంటుంది. 26 బస్ డిపోల్లో చార్జింగ్ స్టేషన్లను అందుబాటులోకి తీసుకువస్తున్నది.2027 డిసెంబరు తర్వాత గ్రేటర్‌లో డీజిల్ బస్సులు నడుపుకూడదనే లక్ష్యంగా ఆర్టీసీ ముందుకువెళ్తోంది. అద్దె ప్రాతిపదికన 1500, మరో 1300 ఈవీ బస్సులు ప్రభుత్వ సహకారంతో తీసుకురావాలని భావిస్తోంది. రెండేళ్ల తర్వాత కేవలం ఈవీ బస్సులనే నడపాలని, డీజిల్ బస్సులు ఓఆర్ఆర్ అవతలే నడపాలని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది.డిపోలవారీగా ఈవీ,హయత్‌నగర్ 2 100హెచ్‌సీయూ 106కూకట్‌పల్లి 60మియాపూర్ 101కంటోన్మెంట్ 80రాణిగంజ్ 70

# ఏజెన్సీ-మైదానం బోర్డర్ రోడ్డు అధ్వాన్నం

### పట్టించుకోని కూటమి ప్రభుత్వంగుంతలమయం, బురదమయం

### నరకయాతన పడుతున్న గోపాలపురం, ఇందుకురు పేట ప్రజలు

గోకవరం, దేవీపట్నం మండలం.గోకవరం మండలం గోపాలపురం నుంచి ఇందుకురు పేటకు వెళ్లే ప్రధాన రహదారి ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. ఏజెన్సీకి మైదాన ప్రాంతానికి బోర్డర్‌గా ఉన్న ఈ కీలక రోడ్డు చిన్నపాటి వర్షానికే పూర్తిగా బురదమయంగా మారి, పెద్ద పెద్ద గుంతలతో నిండిపోయి చెరువును తలపిస్తోంది.ఫోటోల్లో స్పష్టంగా కనిపిస్తున్నట్లు రోడ్డు మొత్తం నీటి గుంతలు, బురదతో నిండిపోయింది. ద్విచక్ర వాహనదారులు జారిపడుతున్నారు, పాదచారులు అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి. ఆటోలు, ట్రాక్టర్లు కూడా ఈ గుంతల్లో కూరుకుపోతున్నాయి. ఏజెన్సీ-మైదానం బోర్డర్‌లో ఉన్న మా రోడ్డును ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రతి వర్షాకాలంలో ఇదే బాధ. పిల్లలు స్కూల్‌కు వెళ్లాలన్నా, పేషెంట్లను ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నా ఈ బురదలోనే నడవాలి. కూటమి ప్రభుత్వం వచ్చినా మా రోడ్డు సమస్యను పట్టించుకోవడం లేదు. అధికారులు, నాయకులు వచ్చి చూసి వెళ్లడం తప్ప పరిష్కారం చూపడం లేదు" అని ఇందుకురు పేట గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నాంపల్లి గుట్టకు పర్యాటక శోభ

### ఆకట్టుకునే మిడ్ మానేరు బ్యాక్ వాటర్ అందాలు

### విమానం ఏర్పాటుతో పెరగనున్న పర్యాటకుల రద్దీ

వేములవాడ(రాజన్న సిరిసిల్ల): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన నాంపల్లి లక్ష్మీనృసింహస్వామి గుట్ట మరింత పర్యాటక శోభను సంతరించుకోనుంది. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు మరింత ఆహ్లాదాన్ని, ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోంది.వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రెండున్నర కిలోమీటర్ల దూరంలో కరీంనగర్ రోడ్డులో ఉన్న నాంపల్లి గుట్ట భక్తులు, పర్యాటకులతో నిత్యం సందడిగా కనిపిస్తుంది. రాజన్న ఆలయానికి వచ్చే భక్తుల కోసం అప్పట్లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా పనిచేసిన చెన్నమనేని విద్యాసాగర్‌రావు గుట్టపైన కాళీయమర్ధనాన్ని నిర్మించారు.



ఐదు తలలతో పడగవిప్పి ఉన్న సర్పంపై చిన్ని కృష్ణుడు నృత్యం చేసే రూపాన్ని తీర్చిదిద్దారు. రాజన్నను దర్శించుకున్న భక్తులు నాంపల్లి గుట్టపైకి చేరుకుని లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుని కాళీయమర్ధనం చూసి వెళుతారు.రాజన్న ఆలయానికి భక్తుల తాకిడి రోజురోజుకు పెరగడంతో నాంపల్లి గుట్టపైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో వీటీడీఏ పరిధిలో విమానాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. అంతేకాకుండా ప్రత్యేక వాహనంపై విమానాన్ని నాంపల్లి గుట్టపైకి తరలించారు. విమానాన్ని గుట్టపైన ధర్మగుడం సమీపంలో హైమాస్ట్ లైట్ సమీపంలో బండరాయిని తొలిచి విమానం విడి భాగాలను బిగించేందుకు పనులు జరుగుతున్నాయి. వచ్చే శ్రావణ మాసంలోగా విమానం ఏర్పాటు చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావడానికి అధికారులు పనుల శరవేగంగా చేస్తున్నారు. గుట్టపైన విమానం ఏర్పాటు చేయడంతో భక్తులు, పర్యాటకుల తాకిడి మరింత పెరిగే అవకాశం ఉంటుంది.ఆకుపచ్చని చెట్లమధ్య బంగారు వర్ణంలో ఆకట్టుకునే కాళీయమర్ధనం నృత్యరూపం భక్తులు, పర్యాటకులను ఆకట్టుకుంటుంది. నాంపల్లి గుట్టపై నుంచి ఉత్తరం వైపు చూస్తే మూలవాగు, పట్టణ వ్యూ కనువిందు చేస్తాయి. దక్షిణం వైపు మానేరు వాగు అందాలతో పాటు పచ్చని తివాచీ పరుచుకున్నట్లు కనిపించే పల్లెగుట్టల అందాలు ఆకట్టుకుంటాయి. గుట్టపైన తూర్పు భాగంలో ఆర్‌అండ్‌ఆర్ కాలనీలు, మిడ్ మానేర్ బ్యాక్ వాటర్ అందాలు, మూలవాగు, మిడ్ మానేరు కలిసే ప్రాంతం చూపరులను ఆకట్టుకుంటుంది.

# నిర్మాణం ఆలస్యమైతే బిల్డర్ ఇల్లు అప్పగించినా పరిహారం చెల్లించాల్సిందే : సుప్రీంకోర్టు

గృహ కొనుగోలుదారుల హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు ) కీలక తీర్పు వెలువరించింది. ఫ్లాట్ నిర్మాణంలో జాప్యం జరిగినప్పుడు.. దానిని అప్పగించిన తర్వాత కూడా బిల్డర్ నుంచి నష్టపరిహారం కోరే హక్కు కొనుగోలుదారులకు ఉంటుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. కేవలం ఫ్లాట్‌ను స్వీకరించినంత మాత్రాన ఆలస్యానికి సంబంధించిన నష్టపరిహారం పొందే హక్కు రద్దు కాదని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఈ తీర్పు రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల హక్కులను మరింత బలోపేతం చేసింది.జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ వి మోహనలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. 2016 లో జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఇచ్చిన తీర్పును పక్కనపెట్టి, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఒక కేసును పునర్విచారణకు స్వీకరించింది. "నిర్మాణ జాప్యానికి సంబంధించిన నష్టపరిహారం అనేది ఫ్లాట్ అప్పగించడానికి ముందు కాలానికి వర్తిస్తుంది. కేవలం ఫ్లాట్‌ను స్వాధీనం చేసుకున్నంత మాత్రాన, ఆ జాప్యానికి పరిహారం కోరే హక్కును కొనుగోలుదారులు కోల్పోరు" అని



ధర్మాసనం వ్యాఖ్యానించిందిాగా ఢిల్లీకి చెందిన టీకేఏ పద్మనాభన్ అనే వ్యక్తి అభియాన్ కోఆపరేటివ్ గ్రూప్ హౌసింగ్ సొసైటీపై 2005లో దాఖలు చేసిన కేసు విచారణ సందర్భంగా ఈ తీర్పు వెలువడింది. ఫ్లాట్ అప్పగింతలో తీవ్ర జాప్యం జరిగిందని ఆయన వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించారు. అయితే ఒప్పందంలోని ఆర్బిట్రేషన్ క్లాజ్‌ను ప్రాతిపదికగా తీసుకుని కింది కోర్టులు ఈ కేసును మధ్యవర్తిత్వానికి పంపాయి. ఈ వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. వినియోగదారుల రక్షణ చట్టం-1986 అనేది ప్రైవేట్ ఆర్బిట్రేషన్ నిబంధనలకు అతీతంగా వినియోగదారులకు అదనపు రక్షణ కల్పిస్తుందని న్యాయస్థానం స్పష్టంచేసింది. ఈ కేసును ఏడాదిలోగా పరిష్కరించాలని ద్వారక జిల్లా వినియోగదారుల ఫోరమ్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది.

# ఎస్ఐఆర్ నమోదును పరిశీలించిన కలెక్టర్ సీహెచ్ ప్రియాంక

ఊట్కూరు, జూన్ 27: నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలోని 31 పీఎస్ పరిధిలో చేపడుతున్న ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆమె సూచించారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, నమోదు ప్రక్రియను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరికి



అవకాశం కల్పించేలా బీఎల్‌వోలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఓటరు జాబితా సవరణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్వో రషీద్, ఎంఆర్ఐ కృష్ణారెడ్డి, బీఎల్‌వో వెంకటేశ్వరమ్మ, బీఎల్ఏ కోరంశివరాజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేతన్ కేసు.. సంచలన విషయాలు వెలుగులోకి..

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన యువ రియల్టర్ కేతన్ అగర్వాల్ (26) హత్యకేసు విచారణ రోజుకో మలుపు తిరుగుతోంది. పుణె సమీప లోహ్‌గఢ్ కోట వద్ద లోయలోకి తోసి కేతన్‌ను హత్య చేయాలని సియాను ఆమె ప్రియుడు చేతన్ ప్రేరేపించాడని పోలీసులు శుక్రవారం వెల్లడించారు. అయితే తాజాగా రెస్క్యూ టీమ్ సభ్యుడు సునీల్ గైక్వాడ్ కీలక విషయాలను వెల్లడించాడు.లోహగఢ్ కోట వద్ద లోయలో లభ్యమైన కేతన్ మృతదేహంపై



ఉన్న గాయాలు ఈ హత్యలోని క్రూరత్వాన్ని స్పష్టం చేస్తున్నాయి. మృతుడి తలపై తీవ్రమైన గాయాలు ఉన్నాయని, అతని పుర్రె(తలభాగం) పూర్తిగా ఛిద్రమైందని సునీల్ గైక్వాడ్ మీడియాకు వెల్లడించారు. అంతేకాకుండా, అతని కాళ్లు, చేతులపై అనేక గాయాలు ఉన్నట్లు గుర్తించారు. ఉదయం 10:30 గంటలకు సమాచారం అందుకున్న రెస్క్యూ టీమ్, సుమారు రెండు గంటల పాటు శ్రమించి దట్టమైన అడవి, నిటారుగా ఉన్న కొండల గుండా మృతదేహాన్ని బయటకు తీసుకువచ్చింది.మధ్యాహ్నం 1:30 గంటలకు మృతదేహాన్ని అంబులెన్స్‌లోకి చేర్చడంతో ఈ ఆపరేషన్ ముగిసింది. ఈ దారుణ ఘటన స్థానికుల్లో తీవ్ర భయాందోళనలు రేకెత్తించింది. అయితే కేతన్ మృతదేహాన్ని వెలికితీసే సమయంలో అక్కడ ఉన్న వారంతా తీవ్రగ్భ్రాంతికి, ఆందోళనకు గురికాగా.. సియా మాత్రం ఎలాంటి భావోద్వేగాలు లేకుండా ప్రశాంతంగా కనిపించిందని రెస్క్యూ టీమ్ తెలిపింది. ఈ నేపథ్యంలో పోలీసులు అన్ని కోణాల్లోనూ దర్యాప్తును వేగవంతం చేశారు. మరోవైపు ఈ కేసులో ప్రముఖ న్యాయవాది ఉజ్వల్ నికమ్‌ను ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటరుగా మహారాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ విషయాన్ని సీఎంవో 'ఎక్స్' వేదికగా వెల్లడించింది.

# నిజామాబాద్ బస్వాపూర్ గ్రామ శివారులో చిరుత సంచారం



నిజామాబాద్, జూన్ 27: జుక్కల్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామ శివారులో చిరుత సంచారం కలకలం రేపింది. గ్రామ శివారులో మేత మేస్తున్న గొర్రెల గుంపులోకి వచ్చిన చిరుత.. ఓ మేకపిల్లను ఎత్తుకెళ్లినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ ఘటనతో అప్రమత్తమైన స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు అక్కడ కనిపించిన అడుగుజాడలను పరిశీలించి అవి చిరుత పాదాలేనని నిర్ధారించారు.ఈ నేపథ్యంలో రైతులు, పశువుల కాపరులు, గ్రామ ప్రజలు ఒంటరిగా పొలాలు, అటవీ ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో అప్రమత్తంగా ఉండాలని, చిరుత కనిపించినా లేదా ఆనవాళ్లు గుర్తించినా వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామ పరిసరాల్లో చిరుత సంచారం నేపథ్యంలో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. అటవీ శాఖ అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైతే చిరుతను బంధించేందుకు తగిన చర్యలు చేపడతామని తెలిపారు.

# 'మొక్కజొన్న సాగులో యాంత్రీకరణతో అధిక లాభాలు'

### రూ.6.5 లక్షల విలువైన వ్యవసాయ పరికరాలు, విత్తనాల పంపిణీ



రుద్రంపూర్, జూన్ 27 : కృషి విజ్ఞాన కేంద్రం, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో భారతీయ మొక్కజొన్న పరిశోధనా సంస్థ ఆర్థిక సహకారం, మొక్కజొన్న పరిశోధనా విభాగం, రాజేంద్రనగర్ సాంకేతిక సహకారంతో శనివారం "మొక్కజొన్న సాగు ? మెలుకువలు" అవగాహన కార్యక్రమంతో పాటు గిరిజన ఉప ప్రణాళికలో భాగంగా రూ.6.5 లక్షల విలువైన మొక్కజొన్న విత్తనాలు, నాటు యంత్రాలు, టార్పాలిన్ పట్టాలు, కలుపు మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మొక్కజొన్న పరిశోధనా విభాగం హెడ్ డా.సుశీల మాట్లాడుతూ.. సాంప్రదాయ పద్ధతులకు బదులుగా యంత్రాల ద్వారా మొక్కజొన్న విత్తనాలు నాటడం వల్ల కూలీల ఖర్చు తగ్గి, రైతులకు అధిక ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ప్రధాన శాస్త్రవేత్త డా.భద్రు మాట్లాడుతూ.. రైతులు మొక్కజొన్న రకాల ఎంపికలో జాగ్రత్త వహించి, మార్కెట్లో గుర్తింపు పొందిన సంస్థలు విడుదల చేసిన విత్తన రకాలనే సాగు చేయాలని సూచించారు. శాస్త్రవేత్త డా. అనూష మొక్కజొన్నలో వచ్చే చీడపీడలు, తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మధ్య తెలంగాణ మండల పరిశోధనా సహాయ సంచాలకులు డా.ఎం.శ్రీధర్ మాట్లాడుతూ.. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవడంతో పాటు వ్యవసాయ యాంత్రీకరణను విస్తృతంగా ఉపయోగించాలని పిలుపునిచ్చారు.డిప్యూటీ మేయర్ సిరివారపు లలిత కుమారి మాట్లాడుతూ.. మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడం స్వాగతించదగ్గ నిర్ణయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డా.భరత్, ఉద్యాన శాస్త్రవేత్త బి.శివతో పాటు సుమారు 150 మంది రైతులు పాల్గొన్నారు. అనంతరం గిరిజన ఉప ప్రణాళికలో భాగంగా గుండాల, అల్లపల్లి, టేకులపల్లి, ఇల్లెందు, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతానగర్, పాల్వంచ, అశ్వాపురం, మణుగూరు మండలాలకు చెందిన 150 మంది రైతులకు మొక్కజొన్న విత్తనాలు, విత్తన నాటు యంత్రాలు, టార్పాలిన్ పట్టాలు, కలుపు మందులను పంపిణీ చేశారు.

## నైపుణ్యం కలిగిన వాహన దారులకు మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేయాలి : జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్

ఇబ్రహీంపట్నం : అధికారులు నైపుణ్యం కలిగిన వాహన దారులకు మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్( జారీ చేయాలని విజిఎన్‌ఫోర్స్‌మెంట్ లెన్స్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ ఆదేశించారు. శనివారం ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ పరీక్ష నిర్వహణ తీరు, ప్రజలకు అందుతున్న సేవలు, వాహన్ పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తుల స్థితిని అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుత ప్రమాణాలు రహదారి భద్రతకు తగినంతగా ఉన్నాయా అని అంచనా వేసి, డ్రైవింగ్ పరీక్ష మరింత కఠినంగా, సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అనేది కేవలం ఒక పత్రం మాత్రమే కాదని, అది రహదారిపై వాహనం నడపడానికి ఇచ్చే అనుమతి అని అన్నారు. నిర్లక్ష్యంగా నిర్వహించే పరీక్షలు నేరుగా రోడ్డు ప్రమాదాలకు దారితీస్తాయని తెలిపారు. దరఖాస్తుదారులతో , సాధారణ ప్రజలతో ఆయన నేరుగా మాట్లాడారు.ప్రజలకు అందుతున్న సర్వీసెస్, వేచి ఉండే సమయం, సిబ్బంది వ్యవహారం మరియు ఆన్‌లైన్ పోర్టల్ వినియోగంపై అభిప్రాయాలు సేకరించారు. ప్రతి దరఖాస్తుదారుని మర్యాదగా చూడాలని, నిర్దేశిత గడువులోపు దరఖాస్తులు పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.వాహన దారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. బ్యాక్‌లాగ్‌లను ప్రాధాన్యతగా క్లియర్ చేయాలని,వాహన్ దరఖాస్తుల పరిష్కారంలో అనవసర జాప్యం తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు.

# గుంటూరు జిల్లాలో మంచికలపూడి ఆర్‌యూబీ పనులు ప్రారంభం

గుంటూరు, జూన్ 27, (న్యూస్ పల్స్)గుంటూరు జిల్లాలోని మంచికలపూడి ఆర్‌యూబీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. రైల్వే గేటు కారణంగా వాహనదారులు ట్రాఫిక్ ఇబ్బందులతో సతమతమయ్యేవారు. ఈ నేపథ్యంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. ఆ ప్రతిపాదనకు ఆమోదం లభించి.. గురువారం నుంచి పనులు ప్రారంభమయ్యాయి. దీంతో ఆరు నెలల పాటు మంచికలపూడి గేటు మూసివేశారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లాలని సూచిస్తున్నారు.గుంటూరు జిల్లాలోని దుగ్గిరాల ప్రాంత వాసుల చిరకాల కోరిక నెరవేరనుంది. మంచికలపూడి మార్గంలో వాహనదారుల కష్టాలు తీరనున్నాయి. మంచికలపూడి మార్గంలో ప్రస్తుతం ఉన్న రైల్వే గేటు కారణంగా వాహనాల రద్దీ నెలకుంటోంది. రైలు వెళ్లే సమయంలో గేటు వేస్తుండటంతో రహదారిపై వాహనాలు బారులు తీరుతున్నాయి. ఒకసారి గేటు పడితే గంటపాటు ఎదురుచూడాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ఈ సమస్యకు మరో ఆరు నెలల్లో పరిష్కారం లభించనుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్లు, రైలు మార్గాలు వంటి మౌలిక వసతుల ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పలుచోట్ల రహదారి అభివృద్ధి పనులు, విస్తరణ, మరమ్మతు పనులు చేపడుతున్నారు. అలాగే ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు కూడా ముందుకు కదులుతున్నాయి. ఈ క్రమంలోనే మంచికలపూడి వద్ద రైల్వే అండర్ బ్రిడ్జ్ (ఆర్‌యూబీ) నిర్మాణ పనులు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ పనులు ఆరు నెలల పాటు కొనసాగుతాయని అధికారులు చెప్తున్నారు. దీంతో అప్పటి వరకూ గేటు మూసే ఉండనుంది. అలాగే గేటుకు కొద్దిగా ముందు రహదారికి గండికొట్టారు. ఆర్‌యూబీ నిర్మాణం పూర్తి అయ్యే వరకూ కె.ఆర్ కొండూరు, మంచికలపూడి గ్రామాలకు వెళ్లాలంటే దుగ్గిరాల మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.మరోవైపు కే. ఆర్. కొండూరు, దుగ్గిరాల పెట్రోల్ బంకుల వద్ద రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులు ప్రారంభమైనట్లుగా బోర్డులు పెట్టాలని వాహనదారులు కోరుతున్నారు. అలాంటి బోర్డులేవీ లేకపోవటంతో గేటు దాకా వెళ్లి.. పనులు జరుగుతున్న నేపథ్యంలో తిరిగి వెనక్కి రావాల్సి వస్తోందని వాపోతున్నారు. అలా కాకుండా ముందే బోర్డుల ద్వారా సమాచారం అందిస్తే వాహనదారులకు ఉపయోగం ఉంటుందని చెప్తున్నారు. మంచికలపూడి గేట్ తరహాలోనే చిలువూరు, దుగ్గిరాల గేట్ల విషయంలోనూ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.దుగ్గిరాల వద్ద మరో రైల్వే లైన్ ఏర్పాటు కానున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో దుగ్గిరాల, చిలువూరు గేట్ల విషయంలోనూ అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. అప్పుడే ట్రాఫిక్ కష్టాలు తప్పుతాయని.. ఇలా గంటల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉండదని చెప్తున్నారు. మంచికలపూడి ఆర్‌యూబీ నిర్మాణ పనులు ప్రారంభం కావటంతో మరో ఆరు నెలల్లో సమస్యకు కొద్దిగా పరిష్కారం లభిస్తుందని.. దుగ్గిరాల, చిలువూరు విషయంలోనూ చర్యలు తీసుకుంటే పూర్తిస్థాయిలో ఇబ్బందులు తప్పుతాయని స్థానికులు చెప్తున్నారు.

# లాభలో బాటలో అవకడో రైతులు

కడప,జూన్ 27, రాయలసీమ రైతులు రూటు మార్చారు.. సంప్రదాయ పంటల్ని పక్కన పెట్టారు. సరికొత్త ప్రయోగాలతో భారీగా లాభాలు అందుకుంటున్నారు. అనంతపురం జిల్లాకు చెందిన రైతు ఆపిల్ సాగు చేసి సక్సెస్ అందుకుంటే.. కడప జిల్లాకు చెందిన యువ రైతు అవకాడో సాగు చేసి ఆదాయం పొందారు. సేంద్రీయ ఎరువులు, బిందు సేద్యంతో విజయం సాధించారు. ఎరాకు ఏకంగా రూ.5 లక్షల వరకు ఆదాయం వచ్చింది.రాయలసీమలో రైతులు వ్యవసాయంలో వినూత్న ప్రయోగాలతో అద్భుతాలు చేస్తున్నారు. కరువు ప్రాంతంగా పిలిచే ప్రాంతాల్లోనూ అధిక దిగుబడిని సాధిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తు?న్నారు. సీమ జిల్లాల్లో కంది, శనగ, ఉలవలు, పెసర్లు, వేరుశెనగ వంటి వాటితో పాటుగా గులాబీ, చామంతి, మల్లెలు కూడా సాగు చేస్తున్నారు. ఉద్యానవన పంటలైన అరటి, బత్తాయి, బొప్పాయి, దానిమ్మ, మామిడిని సాగు చేస్తున్నారు. కొంతమంది రైతులు ఉద్యానవన పంటల్లోనూ వినూత్నంగా ఆపిల్ సాగు చేసి సక్సెస్ అయ్యారు. తాజాగా మరో రైతు సరికొత్తగా అవకాడో సాగు చేస్తూ లాభాలు పొందుతున్నారు.సాధారణంగా అవకాడో వేడి తక్కువగా ఉండే చోట మాత్రమే సాగు చేస్తుంటారు. రాయలసీమ వంటి ప్రాంతంలో వేడి వాతావరణం ఎక్కువగా ఉంటుంది. అయినా సరే అవకాడో సాగు మొదలైంది. కడప జిల్లా లింగాల మండలం వెలిదండ్లకు యువ రైతు కర్ణవరదారెడ్డి అవకాడో సాగు చేయాలని నిర్ణయించుకున్నారు. వేడి వాతావరణం ఉంటుందని తెలిసినా సరే వెనకడుగు వేయలేదు.. ధైర్యంగా అవకాడోను సాగు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. నాలుగేళ్ల క్రితమే ప్లాన్ చేసి.. కర్ణాటకలోని కూర్గ్ దగ్గర అంటుకట్టి మొక్కల్ని తెప్పించారు..రైతు కర్ణవరదారెడ్డి తనకున్న రెండెకరాల పొలంలో ఎకరాకు 110 మొక్కల చొప్పున అవకాడో మొక్కల్ని నాటారు. నీటి కొరత లేకుండా బిందు సేద్యం చేశారు.. అంతేకాదు రసాయన ఎరువులు కాకుండా సేంద్రియ ఎరువుల్ని ఉపయోగించారు. పంటకు ఎలాంటి తెగుళ్లు రాకుండా జాగ్రత్తగా నాలుగేళ్ల పాటూ చూసుకున్నారు. రైతు ఆదివారం రోజు కాయల్ని తొలిసారి కోశారు. ఎకరాకు ఐదు టన్నుల దిగుబడి వచ్చిందని.. మరో ఐదు టన్నుల పంట కోయాల్సి ఉందని రైతు చెబుతున్నారు. కేజీ రూ.100 చొప్పున విక్రయించారు.. వ్యాపారులు నేరుగా కర్ణవరదారెడ్డి తోట దగ్గరకు వచ్చి కొనుగోలు చేయడం విశేషం. రైతు ఎకరాకు రూ.5 లక్షల ఆదాయం పొందారు. ప్రతికూల పరిస్థితులు ఉన్నా సరే రైతు మాత్రం వెనకడుగు వేయలేదు.. ధైర్యం చేసి అవకాడో సాగు చేసి లాభాలు అందుకున్నారు.ఇటీవల కడప జిల్లాకు చెందిన మరో రైతు బత్తాయి పంట సాగు చేసి రూ.కోటికిపైగా ఆదాయం పొందారు. అలాగే అనంతపురం జిల్లాలో ఆపిల్ సాగు చేసి మరో రైతు సక్సెస్ అయ్యారు.. ఆయనకు మంచి దిగుబడి వచ్చింది. రాయలసీమలో పరిస్థితులు మెల్లిగా మారిపోతున్నాయి. సరికొత్త ప్రయోగాలతో రైతులు సక్సెస్ అవుతున్నారు. ఈ రైతుల్ని ఆదర్శంగా తీసుకుని మరికొందరు కూడా సరికొత్త ఉద్యానవన పంటల్ని సాగు చేసే పనిలో ఉన్నారు. అలాగే బిందు సేద్యం, సేంద్రీయ ఎరువులతో పంటల్ని సాగు చేస్తున్నారు.

# సాయికృష్ణ కేసులో అధికారులకు ఉచ్చు



విజయవాడ, జూన్ 27, : సాయికృష్ణ అదృశ్యం కేసులో ఇంకా సమాధానాలు దొరకని ప్రశ్నలు చాలానే ఉన్నాయి. లాకప్‌డెత్ అని సిట్ దర్యాప్తులో తేలినప్పటికీ శవాన్ని ఎలా మాయం చేశారనే మిస్టరీ మాత్రం ఇంకా వీడలేదు. ఆ దిశగానే సిట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. టెక్నికల్ ఎవిడెన్స్‌తోపాటు సిబ్బంది నుంచి సమాచారాన్ని రాబట్టే ప్రయత్నాల్లో ఉన్నారు. అయితే ఈ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఐ నాగరాజు ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు. ఆయన్ని కస్టడీలోకి తీసుకొని ప్రశ్నించేందుకు సిట్ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఆయన ఒక్కడే శవాన్ని మాయం చేసే అవకాశం లేదని అంటున్నారు. ఆయనకు సహకరించింది ఎవరు? అనే సస్పెన్స్ కొనసాగుతోంది. ఆయనతో సన్నిహితంగా ఉండే హెడ్‌కానిస్టేబుల్స్‌ను ప్రశ్నించాలని చూస్తున్నారు. వారు మాత్రం ప్రస్తుతానికి అజ్ఞాతంలో ఉన్నారు. సాయికృష్ణ కేసులో దర్యాప్తును ముమ్మరం చేసిన సిట్ అధికారులు కృష్ణలం పోలీస్ స్టేషన్‌లో మే ఆరో తేదీ నుంచి మే 8 వరకు అంటే రెండు రోజుల పాటు ఏం జరిగిందనే విషయంపై ఆరా తీస్తున్నారు. మార్కాపురంలో సాయికృష్ణను అరెస్టు చేసిన పోలీసులు స్టేషన్‌కుతీసుకొచ్చిన తర్వాత ఏమయ్యాడనే దిశగానే దర్యాప్తు సాగుతోంది. లాకప్‌డెత్ అయినట్టు నిర్ధారణకు వచ్చిన దర్యాప్తు టీం, శవాన్ని ఎలా మాయం చేశారనే విషయంపై ఫోకస్ చేసింది. ఈ విషయం గురించే కృష్ణలంక పోలీస్‌స్టేషన్ సిబ్బందిని గ్రిల్ చేస్తున్నారు. ఈ స్టేషన్‌లో మొత్తం 60 మంది పని చేస్తున్నారు. వీరిలో చాలా మందిని ఇప్పటికే ఒకిటికి రెండుసార్లు విచారించింది. వీరితోపాటు మార్కాపురం నుంచి సాయికృష్ణను తీసుకొచ్చిన టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని కూడా ప్రశ్నిస్తున్నారు. వీటితోపాటు బాధిత కుటుంబ సభ్యులు చెప్పిన వారిని కూడా విచారణకు పిలుస్తున్నారు. స్టేషన్‌లో ఉన్న సిబ్బంది మొత్తాన్ని విచారించారు కానీ ఇద్దు హెడ్ కానిస్టేబుల్స్ మాత్రం ఇంత వరకు విచారణకు హాజరుకాలేదు. నాగరాజు అరెస్టు అయిన రోజు నుంచి వీరంతా అజ్ఞాతంలో ఉన్నారు. వీరిలో ఒకరు ఏడేళ్లుగా ఇదే స్టేషన్‌లో పనిచేస్తున్నారు. మరో కానిస్టేబులు ఏడాది క్రితమే ఈ స్టేషన్‌కు వచ్చారు. వీళ్లిద్దరూ నాగరాజుకు చాలా సన్నిహితంగా ఉండే వారు. ఏ పని చేయాలని అన్నా నాగరాజు వీళ్లకే ముందు చెప్పేవారు. అందుకే వీళ్లను ప్రశ్నిస్తే కేసులో కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు. ఇప్పటికే విచారణకు రావాలని వారికి సమాచారం చేరవేశారు.ప్రస్తుతానికి ఈ ఇద్దరి ప్రమేయంపై ఎలాంటి ఆధారాలు సిట్ అధికారులకు దొరకలేదు. వీరిని సాక్షులుగానే విచారణకు పిలుస్తున్నారు. వీళ్ల ప్రమేయంపై ఆధారాలు లభిస్తే మాత్రం వీళ్లను కూడా నిందితుల జాబితాలో చేర్చే ఛాన్స్ ఉంది. ఆ ఆధారాలను కూడా సేకరించే పనిలో సిట్ టీం సీరియస్‌గా దృష్టి పెట్టింది. ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్న వీళ్ల ఆచూకీ కోసం అన్ని మార్గాల్లో తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు నాగరాజును కస్టడీలోకి తీసుకొని విచారిస్తే మరింత సమాచారం లభిస్తుందని కూడా ఆలోచిస్తున్నారు. అందుకే కస్టడీకి తీసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. కోర్టులో కస్టడీ పిటిషన్ దాఖలు చేశారు. 12 రోజుల పాటు ప్రశ్నించేందుకు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు నాగరాజు తరఫున లాయర్లు సమయం కోరడంతో విచారణ 29కి వాయిదా పడింది. సాయికృష్ణ కేసుపై జుడీష్యియల్ విచారణ చేపట్టాలనే కొత్త వాదన కుటుంబ సభ్యుల నుంచి వచ్చింది. సిట్ దర్యాప్తుపై వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్టేషన్‌లో సీసీటీవీ ఫుటేజ్ మాయమవ్వడం, ఇతర విషయాలపై వారంతా డౌట్స్ రైజ్ చేస్తున్నారు.

# 5న భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభం

విజయనగరం జూన్ 27, ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, నవ్యాంధ్రప్రదేశ్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. జూలై 5న భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని అత్యంత వైభవంగా ప్రారంభించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుని, రికార్డు సమయంలో పనులను పూర్తి చేయించారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం



నుంచి తుది అధికారిక షెడ్యూల్ ఆమోదం కోసం రాష్ట్ర అధికార యంత్రాంగం ప్రస్తుతం వేచి చూస్తోంది. ప్రస్తుతం విశాఖపట్నంలో ఉన్న విమానాశ్రయం ఐఎన్ఎస్ డేగా నేవీ రక్షణ పరిధిలో ఉండటం వల్ల అంతర్జాతీయ సర్వీసులకు, రాత్రి వేళల్లో విమానాల రాకపోకలకు అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా జీఎమ్ఆర్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించారు. అత్యాధునిక రన్‌వే, అంతర్జాతీయ కార్గో టెర్మినల్, ఏకకాలంలో పదుల సంఖ్యలో విమానాలు పార్క్ చేసే ఏప్రాన్ సౌకర్యాలతో ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ రూపుదిద్దుకుంది. ఇది అందుబాటులోకి వస్తే ప్రపంచ దేశాల నుండి నేరుగా విశాఖకు విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయిభోగాపురం విమానాశ్రయం కేవలం ప్రయాణికుల రాకపోకలకే పరిమితం కాకుండా, ఉత్తరాంధ్ర ఆర్థిక వృద్ధికి ఒక ప్రధాన చోదక శక్తిగా మారబోతోంది. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఉన్న ఫార్మా హబ్‌లు, ఐటీ కారిడార్లు, అక్వా రంగానికి ఈ అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ కార్గో సేవలు విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నాయి. ఇక్కడి ఉత్పత్తులను నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు వీలవుతుంది. దీనివల్ల వందలాది గ్లోబల్ కంపెనీలు ఉత్తరాంధ్ర వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని, తద్వారా వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆర్థిక విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్ వరకు ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన సిక్స్ లేన్ బీచ్ కారిడార్ రోడ్డు పనులను కూడా వేగవంతం చేసింది. ఈ కనెక్టివిటీ వల్ల భోగాపురం పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి రెక్కలు వచ్చాయి. అలాగే రుషికొండ, భీమిలి, తొట్లకొండ తీరప్రాంతాలు గ్లోబల్ టూరిజం స్పాట్స్‌గా మారబోతున్నాయి. అంతర్జాతీయ పర్యాటకులు నేరుగా ఇక్కడికి చేరుకునే వీలుండటంతో హోటల్, హాస్పిటాలిటీ రంగాలు ఊపందుకోనున్నాయి.గతంలోనే ఈ ప్రాజెక్టుకు బీజం వేసిన చంద్రబాబు నాయుడు, మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భోగాపురం పనులపై ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహించారు. నిధుల కొరత లేకుండా చూస్తూ, నిర్మాణ సంస్థ జీఎమ్ఆర్‌పై ఒత్తిడి తెచ్చి పనులను పరుగులు పెట్టించారు. పౌర విమానయాన శాఖ నుంచి అవసరమైన అన్ని రకాల అనుమతులు, ట్రయల్ రన్స్‌ను ఇప్పటికే విజయవంతంగా పూర్తి చేశారు. జూలై 5న ఈ మెగా ప్రాజెక్ట్‌ను ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభించి, తమ ప్రభుత్వ డెవలప్‌మెంట్ విజన్‌ను దేశవ్యాప్తంగా చాటాలని కూటమి భావిస్తోంది. ఎయిర్‌పోర్ట్ రన్‌వే, టెర్మినల్ బిల్డింగ్, ఏటీసీ టవర్ పనులు వంద శాతం పూర్తవడంతో పీఎమ్ఓ నుంచి క్లియరెన్స్ రాగానే అధికారికంగా ప్రారంభోత్సవ తేదీని ప్రకటించనున్నారు. ప్రధాని మోదీ పర్యటన ఖరారైతే.. అదే రోజు ఉత్తరాంధ్రలో మరికొన్ని కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ సిద్ధం చేస్తోంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం అనేది నవ్యాంధ్రప్రదేశ్ జెట్ స్పీడ్‌తో అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ఒక మైలురాయి కాబోతోందనడంలో ఎలాంటి సందేహం లేదని సామాన్య ప్రజల భావన.

# జూలై మూడు నుంచి అక్షర గోవిందం

తిరుమల, జూన్ 27, (న్యూస్ పల్స్)చిన్నారుల తల్లిదండ్రులకు తిరుమల తిరుపతి దేవస్థానం మంచి అవకాశం కల్పిస్తోంది. శ్రీవారి సన్నిధిలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన నిర్వహించుకునే సదుపాయం కల్పిస్తోంది. అక్షర గోవిందం పేరుతో జూలై మూడో తేదీ నుంచి ఈ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు టీటీడీ తెలిపింది. ఆసక్తి గల తల్లిదండ్రులు వకుళామాత ఆలయానికి గంట ముందుగా చేరుకుని నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. కార్యక్రమంలో భాగంగా టీటీడీ ఉచితంగా కిట్లు కూడా అందించనుంది.తిరుమల తిరుపతి దేవస్థానం మరో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. జూలై మూడో తేదీ నుంచి అక్షర గోవిందం కార్యక్రమం ప్రారంభించనుంది. చిన్నారులలో సనాతన ధర్మంపై ఆసక్తి పెంచటం, వారి విద్యాభ్యాసం శుభప్రదంగా సాగాలనే ఉద్దేశంతో అక్షర గోవిందం, అన్న ప్రాశన కార్యక్రమాలను జూలై మూడో తేదీ నుంచి టీటీడీ ప్రారంభించనుంది. తిరుపతిలోని వకుళామాత ఆలయంలో అక్షర గోవిందం , అన్నప్రాశన కార్యక్రమాలు ప్రారంభ కానున్నాయి. జూలై మూడో తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి 12 గంటల 30 నిమిషాల వరకూ వకుళామాత ఆలయంలో సంప్రదాయబద్ధంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం జరుగుతుంది. అక్షరాభ్యాసం పూర్తి అయిన తర్వాత ఆశీర్వచనం, ప్రసాదం, ప్రత్యేకంగా రూపొందించిన అక్షర గోవిందం కిట్ టీటీడీ అందిస్తుంది.అక్షర గోవిందం కార్యక్రమంలో పాల్గొనేందుకు మూడు నుంచి ఐదేళ్లలోపు వయసు ఉన్న చిన్నారులు అర్హులు. ఇక అక్షరాభ్యాసం పూర్తయిన తర్వాత అందించే అక్షర గోవిందం కిట్‌లో టీటీడీ వివిధ వస్తువులను చేర్చింది. రాతపలక, బలపంతో పాటుగా శ్రీవారి అక్షింతలు, కంకణం, పసుపు, కుంకుమ, వకుళామాత, వేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవారు సరస్వతీ దేవి చిత్రపటాలు ఉంటాయి. అలాగే గోవిందనామాలు, శ్రీవారి సుప్రభాతం, పెద్దబాలశిక్ష వంటివి ఉచితంగా అందిస్తారు. అక్షరాభ్యాసంతో పాటుగా వకుళామాత ఆలయంలో వేదమంత్రోచ్చారణల మధ్య చిన్నారులకు అన్నప్రాశన కూడా నిర్వహిస్తారు.మరోవైపు అక్షర గోవిందం కార్యక్రమంలో పాల్గొనేందుకు ముందస్తు అనుమతి తప్పనిసరి. ఈ కార్యక్రమంలో పాల్గొనే ఆసక్తి ఉన్నవారు గంట ముందుగానే వకుళామాత ఆలయానికి చేరుకుని ఆలయ ప్రాంగణంలో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని టీటీడీ తెలిపింది. అలాగే జూలై నాలుగో తేదీ నుంచి మంగళవారం మినహా మిగతా వారం రోజులూ వకుళామాత ఆలయంలో శుభ ముహూర్తంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు.రోజుకు 50 మంది చిన్నారులకు... బ్యాచ్‌కు 25 మంది చొప్పున రెండు బ్యాచులలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. అలాగే అక్షర గోవిందం కార్యక్రమానికి హాజరయ్యే చిన్నారులు తల్లిదండ్రులు సంప్రదాయ వస్త్రధారణలో హాజరుకావాల్సి ఉంటుందని టీటీడీ తెలిపింది

# విధేయత ... అనిశ్చితా...

విజయవాడ, జూన్ 27, వైసీపీలో మాత్రం జగన్ మాటకు ఎదురుండదు. ఆయన దృష్టిలో పడితే మంత్రి పదవి గ్యారంటీ. అందుకే వైసీపీ నేతలు యాక్టివ్ గా ఉంటారు. మిగిలిన పార్టీలలోఅలా ఉండదు. ఎవరికి చివరి నిమిషంలో మంత్రి పదవి దక్కుతుందన్నది ఎవరికీ తెలియదు. కానీ జగన్ విషయంలో అలా కాదు. తాను డిసైడ్ అయితే ఇక జగన్ ను ఇన్ ఫ్యూయెన్స్ చేసే మరొకరు పార్టీలో లేకపోవడంతో ఎక్కువ మంది నేతలు జగన్ దృష్టిలో పడతారు. అందుకే పదకొండు సీట్లకు పరిమితమయినా వైసీపీ మంచి ఊపు మీద ఉండటానికి ఇదే కారణం. మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే తమకు ప్రాధాన్యత దక్కుతుందని భావిస్తారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పేర్ని నాని లాంటి వారు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. అలాగని అంబటి రాంబాబు, పేర్ని నానిలు కేవలం పదవుల కోసమే చేసే వారు మాత్రం కాదు. జగన్ అంటే వారికి పిచ్చ అభిమానం. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచి ఇద్దరూ కాంగ్రెస్ లోనే ఉన్నారు. తర్వాత జగన్ పార్టీలో చేరారు. పార్టీ ఓడినా, గెలిచినా వీరు మాత్రం జగన్ మాట జవదాటరు. పార్టీని వదిలి వెళ్లాలన్న ఆలోచన చేయరు. జగన్ కోసం వీళ్లు 2024 ఎన్నికల ఫలితాల తర్వాత నుంచి మాత్రం ఎఫెన్స్ గానే ఉన్నారు. ఎన్ని కేసులు నమోదయినా వెనక్కుతగ్గరన్న పేరుంది. జగన్ పట్ల విధేయతగా ఉండటంతో పాటు జగన్ పై ఎవరు విమర్శించినా వెంటనే మీడియా ముందుకు వచ్చి నాలుగు దులిపి వెళతారు. ఇద్దరూ కాపు సామాజికవర్గం నేతలయినప్పటికీ ఏనాడూ జగన్ పార్టీ నుంచి బయటకు వెళ్లాలన్న ఆలోచన కూడా చేయరు. అంతేకాదు తమ సొంత సామాజివకర్గమే అయినా పవన్ కల్యాణ్ పై విమర్శలకు వెనుకాడరు. జగన్ మోహన్ రెడ్డి రాజకీయాల్లో ఒక విషయం మాత్రం ఒప్పుకోవాలి. ఆయన తన నాయకులకు, ప్రతినిధులకు ఇచ్చే బాధ్యత చాలా క్లియర్ గా ఉంటుంది. ఎవరు ఏం మాట్లాడాలి, ఏం చేయాలి అన్న దానిపై సందిగ్దత ఉండదు. జగన్ కోసమే నిలబడటమే తెలుసు తప్ప.. సొంత సామాజికవర్గం దూరమవుతుందన్న ఆలోచన కూడా చేయరు. అయితే వీళ్లిద్దరూ వైసీపీ అధికారంలోకి వస్తే మంత్రి పదవులు తమకు వస్తాయని ఆశించి మాత్రం విమర్శలు చేయరు. వీళ్లిద్దరూ జగన్ కు అత్యంత నమ్మకమైన నేతలు. జగన్ పై ఈగవాలినా ఊరుకునే రకం కాదు. అందుకే వైసీపీలో వీరిద్దరికీ ప్రత్యేకమైన స్థానం ఉందని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి చాలామంది ఎమ్మెల్యేలు తెలుగుదేశం కూటమి వైపు చూస్తున్నట్లు ప్రచారంలో ఉంది. అయితే ఈ జాబితాలో ఓ ముగ్గురు ఇప్పుడు తాజాగా చేరారు. ఆ ముగ్గురు ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీకి టచ్లోకి వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా నారా లోకేష్ తో మాట్లాడినట్లు ప్రచారం సాగుతోంది. దీంతో ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కూడా చర్చకు దారితీస్తోంది. అసలు టిడిపికి టచ్ లోకి ఎవరు వచ్చారు. టిడిపి వారిని తీసుకుంటుందా? అనే అనుమానాలు కూడా ఉన్నాయి. కానీ ఏదో జరుగుతోందన్న అనుమానాలు మాత్రం బలపడుతున్నాయి. ఒకరిద్దరూ టిడిపి ఎమ్మెల్యేల విషయంలో వివాదాలు నడుస్తున్నాయి. స్థానిక పరిస్థితుల దృష్ట్యా వారు లైన్ దాటి వ్యవహరిస్తున్నారు. అటువంటి వివాదాస్పద ఎమ్మెల్యేలకు వైసీపీ టచ్ లోకి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. వారు వైసీపీలోకి వెళ్లిన మరుక్షణం.. వైసీపీ నుంచి ఓ ముగ్గురు ఎమ్మెల్యేలను లాగేందుకు ప్లాన్ సిద్ధం చేసినట్లు తెలుస్తోందివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 11 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. అందులో రాయలసీమ నుంచి ఏడుగురు ఉన్నారు. ప్రకాశం జిల్లా నుంచి ఓ ఇద్దరు గెలిచారు. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి మరో ఇద్దరు ఉన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ద్వారకానాథ్ రెడ్డి, బాల నాగిరెడ్డి, టి చంద్రశేఖర్, బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, డాక్టర్ దాసరి సుధా, విశ్వేశ్వర రాజు, మత్స్యలింగం, అమర్నాథ్ రెడ్డి, విరూపాక్ష తదితరులు ఉన్నారు. అయితే ఇందులో రిజర్వుడు నియోజకవర్గాలు ఎమ్మెల్యేలు అధికం. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంతో అసెంబ్లీకి హాజరు కావడం లేదు జగన్మోహన్ రెడ్డి. అయితే ఇందులో మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు ఈ నిర్ణయంతో విభేదిస్తున్నారు. వారంతా అసెంబ్లీకి వెళ్లాలని ఎక్కువగా కోరుకుంటున్నారు. కానీ ఆ కోరిక తీరడం లేదు.మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుంజుకునే పరిస్థితులు కనిపించడం లేదు.

# రోజూ నాలుగు తులసి ఆకులు తింటే- బీపీ, కొలెస్ట్రాల్, జీర్ణ సమస్యలకు చెక్...!!



తులసి. ఈ మొక్క ఆధ్యాత్మికతలో ఎంతో పవిత్రమైనది. తులసిలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. యాంటీఆక్సిడెంట్లు, యాంటీవైరల్, యాంటీబాక్టీరియల్ గుణాలు కలిగి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి . రోజూ ఉదయం పరగడుపున 5 నుండి 7 తులసి ఆకులు నమలడం వల్ల శరీరానికి అద్భుతమైన ప్రయోజనాలు చేకూరుతాయి. రక్తపోటు.. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచటంలో సహకరిస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. తులసి ఆకు లో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి రక్తపోటు స్థాయిలను మరియు కొలెస్ట్రాల్‌ను కూడా నియంత్రణలో ఉంచుతాయి. క్యాన్సర్, ఊబకాయం, గుండె సమస్యల పరిష్కారంతో తులసి ప్రభావం చూపుతుంది. తులసి ఆకులు క్యాన్సర్ కారక కణాలు.. హెచ్‌ఐవి కణాల పెరుగుదలను అరికట్టడంలో కూడా సహాయపడతాయి. రక్తాన్ని శుద్ధి చేసి, తద్వారా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. తులసి టీ తాగడం వల్ల శరీరం నుండి విషపదార్థాలను బయటకు పంపించి, జీర్ణవ్యవస్థను శుభ్రపరచడం ద్వారా మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఎవరైనా తులసి నీటిని క్రమం తప్పకుండా తాగితే, వారు అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందుతారు. రక్తపోటు- ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడు తుంది. రక్తపోటుతో బాధపడేవారు ప్రతిరోజూ కొన్ని తులసి ఆకులను తినడానికి లేదా మార్కెట్లో సులభంగా లభించే తులసి టీని తాగడానికి ఇష్టపడవచ్చు. రోజూ తీసుకోవటంతో ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి వల్ల కలిగే అల్సర్ల ప్రభావాలను ఎదుర్కోవడంలో తులసి ఆకులు అద్భుతంగా పని చేస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచటంలో తులసి మేలు చేస్తుంది. ప్రతిరోజూ ఉదయం కొన్ని తులసి ఆకులను నమలడం లేదా గోరువెచ్చని నీటితో తులసి ఆకులను క్రమం తప్పకుండా తాగడం మంచిది. మూత్రపిండాల్లో రాళ్లు మరియు గౌట్ సమస్యను నివారించడంలో ప్రభావ వంతంగా పని చేస్తుందని చెబుతున్నారు. తులసి ఆకులలోని మూత్రవిసర్జన గుణాలు, ఆర్థరైటిస్ మరియు గౌట్ సమస్యలను నయం చేయడానికి వాటిని సమర్థవంతమైన సహజ ఔషధంగా చేస్తాయి. ఇలా తులసి ద్వారా ఎన్నో రకాలుగా ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.

# స్ట్రీట్ స్టైల్ 'వెజ్ మోమోస్' ఇంట్లోనే ఈజీగా చేసుకోండిలా..!



ఇటీవలి కాలంలో ఫుడ్ ప్రియులు ఎక్కువగా ఇష్టపడే రెసిపీలలో మోమోస్ ఒకటి. చాలామంది వెరైటీ రకం మోమోస్ ను తినడానికి ఇష్టపడుతుంటారు. అయితే బయట లభించేవి అంత హెల్దీనా..? కాదా..? తెలియదు. కాబట్టి ఇంట్లోనే ఇలా ఈజీగా వెజ్ మోమోస్ ప్రిపేర్ చేసుకోండి. ఇలా చేస్తే చాలా రుచిగా ఉంటాయి. అందరూ ఎంతో ఇష్టంగా తింటారు. మరి ఈ సూపర్ టేస్టీ వెజ్ మోమోస్ ను ఎలా తయారు చేయాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? పూర్తి వివరాలు ఇక్కడ చూడండి.. వెజ్ మోమోస్ తయారీకి కావాల్సన పదార్థాలు చూస్తే.. మైదా పిండి రెండు కప్పులు, క్యాబేజీ తరుగు రెండు కప్పులు, క్యారెట్ తరుగు అర కప్పు, క్యాప్సికమ్ తరుగు అర కప్పు, ఉల్లిపాయ ముక్కలు ఒకటి చిన్నది, అల్లం, వెల్లుల్లి తరుగు ఒక టేబుల్ స్పూన్, మిరియాల పొడి ఒక టేబుల్ స్పూన్, సోయా సాస్ ఒక టేబుల్ స్పూన్, నూనె రెండు టేబుల్ స్పూన్ లు, ఉప్పు రుచికి సరిపడా, నీళ్లు సరిపడా తీసకోవాలి. ఇప్పుడు వెజ్ మోమోస్ తయారీ విధానం చూస్తే.. మరిన్ని కనుగొనండి అనీనిటతిఏవనిబిబ ఉ పిండి స్టఫింగ్ ఈనీనీట వెల్లుల్లి ముందుగా మైదా, ఉప్పు, నూనె, నీళ్లు కలిపి 20 నిమిషాలు పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు నూనెలో కూరగాయలు, సాస్, ఉప్పు వేసి పెద్ద మంటపై వేయించాలి. ఆ తర్వాత చల్లార్చాలి. ఇప్పుడు పూరీలా ఒత్తి, స్టఫింగ్ పెట్టి, మీకు నచ్చిన ఆకారంలో మోమోస్ ను చుట్టాలి. ఆ తర్వాత స్టీమర్ పై 10 నుంచి 12 నిమిషాలు ఆవిరిపై ఉడికించాలి. అంతే ఇప్పుడు సర్వ్ చేసుకోవడమే.. సూపర్ టేస్టీ వెజ్ మోమోస్ రెడీ అయినట్టే.

# ఖాళీ కడుపుతో యాపిల్ ను ఉడికించిన నీటిని తాగండి చాలు..!!



ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల చాలామంది రకరకాల జీర్ణక్రియ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. రోజువారీ గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి ఇబ్బందుల నుంచి ఉపశమనం కోసం మాత్రలపై ఆధారపడకుండా, సులభంగా ఇంట్లోనే సిద్ధం చేసుకునే సహజ సిద్ధమైన చిట్కాలు ఎంతో మేలు చేస్తాయి. అలాంటి వాటిలో యాపిల్ ను ఉడికించిన వాటర్ ఒకటి. ఇది మన జీర్ణవ్యవస్థను సహజ రీతిలో కాపాడుతూ కడుపును ఆరోగ్యంగా ఉంచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. సాధారణంగా పచ్చి యాపిల్స్ తినడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని డాక్టర్లు చెబుతుంటారు. అయినప్పటికీ, సున్నితమైన జీర్ణశక్తి ఉన్నవారికి లేదా తరచుగా కడుపు సమస్యలతో బాధపడేవారికి పచ్చి యాపిల్‌లోని కఠినమైన పీచును అరిగించుకోవడం కాస్త కష్టమైన పనే. అలాంటి సమయంలో ఉడికించిన యాపిల్ ముక్కలు, నీటిని తీసుకోవడం వల్ల అందులోని సహజ పీచు పదార్థం మెత్తబడి, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపులో మంటను క్రమంగా తగ్గించి జీర్ణకోశాన్ని ప్రశాంతపరుస్తుంది. ఉడికించిన యాపిల్ అందించే ప్రయోజనాలుయాపిల్‌ను నీటిలో ఉడికించినప్పుడు అందులో ఉండే 'పెక్టిన్' అనే కరిగే పీచు పదార్థం (సొల్యూబుల్ ఫైబర్) లోపల మరింత క్రియాశీలంగా మారుతుంది. ఇది ఓ చక్కటి ప్రీబయోటిక్‌లా పనిచేస్తూ పేగుల్లో నివసించే మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. తీవ్రమైన మలబద్ధకం సమస్యతో రాత్రి సమయంలో ఇబ్బంది పడేవారికి ఇది మలవిసర్జన ప్రక్రియను సాఫీగా మార్చుతుంది. అతిసారం లేదా విరేచనాల ఇబ్బంది ఉన్నప్పుడు పేగుల్లోని అదనపు నీటిని గ్రహించి ఉపశమనాన్ని కలిగిస్తుంది. నిరంతరం వేధించే ఎసిడిటీ, గుండెల్లో మంటతో సతమతమయ్యే వారికి ఉడికించిన యాపిల్, దాని నీరు ఓ ఔషధంగా ఉపయోగపడుతుంది. ఇది కడుపు లోపలి పొరలపై ఒక పూతలా ఏర్పడి యాసిడ్ ప్రభావాన్ని వేగంగా తగ్గిస్తుంది. ఆయుర్వేద వైద్య విధానం ప్రకారం కూడా, ఉడికించిన యాపిల్ శరీరంలో తేలికగా అరిగి, జీర్ణక్రియ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఇది శరీరంలో ఏర్పడే వాత, పిత్త దోషాలను సమతుల్యం చేసి, జీర్ణవ్యవస్థలోని లోపాలను



రక్షిస్తుంది. ఉడికించిన యాపిల్‌ను ఎలా తయారు చేయాలి? దీన్ని తయారు చేయడం కూడా చాలా సులభం. దీనికోసం ఓ యాపిల్ తీసుకుని, దానిపై ఉన్న తొక్కను తొలగించి చిన్న ముక్కలుగా కోసుకోవాలి. ఆ తర్వాత తగినన్ని నీళ్లలో ఈ ముక్కలను వేసి అవి మెత్తబడే వరకు బాగా ఉడికించాలి. ఆపై ఉడికిన ముక్కలను తేలికగా నలిపి, గోరువెచ్చగా ఉన్నప్పుడే నేరుగా తినాలి. దీని రుచిని, జీర్ణశక్తిని మరింత పెంచుకోవడానికి చిటికెడు దాల్చినచెక్క పొడిని కూడా చేర్చుకోవచ్చు. ఉడికించిన నీటిని పారవేయకుండా దాన్ని తాగాలి. ఉడికించిన యాపిల్‌ను ఉదయం పూట ఖాళీ కడుపుతో లేదా సాయంత్రం వేళల్లో తేలికపాటి స్నాక్‌గా తీసుకోవడం వల్ల గరిష్ట ఫలితాలు పొందవచ్చు. చిన్న పిల్లలు, వయోవృద్ధులు, కడుపు సమస్యల నుంచి కోలుకుంటున్న రోగులకు ఇది సులభంగా అరిగి, శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. రక్తంలో చక్కెర స్థాయి ఎక్కువగా ఉన్న మధుమేహ రోగులు మాత్రం దీనిని వైద్యుల సలహాతో తగిన పరిమాణంలో మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. సహజసిద్ధమైన పద్ధతుల ద్వారా జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుచుకోవాలని భావించే వారికి ఉడికించిన యాపిల్ ఒక చక్కని ప్రత్యామ్నాయ మార్గం. నిత్యం దీనిని ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల పొట్ట ఉబ్బరం తగ్గి జీర్ణ సామర్థ్యం రోజురోజుకూ పెరుగుతుంది. రోజువారీగా సమతుల్య ఆహారంతో పాటు ఇలాంటి చిన్న ఆరోగ్య చిట్కాలను పాటించడం వల్ల భవిష్యత్తులో వచ్చే దీర్ఘకాలిక పేగు వ్యాధుల పెను ముప్పుల నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు.

# వాస్తు ప్రకారం ఇంట్లో ఈ మొక్క పెంచండి చాలు



ఇంటిని అందంగా అలంకరించుకోవడానికి చాలామంది రకరకాల మొక్కలను పెంచుతుంటారు. వాటిలో 'లక్కీ బాంబూ' (వెదురు మొక్క) అత్యంత ప్రాచుర్యం పొందింది. ఇంటి అలంకరణ కోసమే కాకుండా, వాస్తు శాస్త్రం ప్రకారం కూడా ఈ లక్కీ బాంబూకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఇంట్లో ఈ మొక్కను ఉంచడం వల్ల సకారాత్మక శక్తి పెరిగి, ప్రతికూలతలు తొలగిపోతాయని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఇది కుటుంబ సభ్యుల మధ్య బంధాలను బలోపేతం చేయడంతో పాటు ప్రశాంతమైన వాతావరణాన్ని అందిస్తుంది. లక్కీ బాంబూ మొక్క ఇంట్లోని దోషాలను నివారించి ఐశ్వర్యం, ఆరోగ్యం, విజయం, కీర్తిని ఆకర్షిస్తుంది. ఈ మొక్కను సరైన దిశలో ఉంచినప్పుడు మాత్రమే ఆశించిన ఫలితాలు లభిస్తాయి. వాస్తు నియమాలను పాటించకుండా ఎక్కడ పడితే అక్కడ ఉంచితే దీని వల్ల ప్రయోజనం ఉండకపోవచ్చు.

అందుకే ఇంట్లో లేదా ఆఫీసులో లక్కీ బాంబూను ఉంచేటప్పుడు కొన్ని కీలక విషయాలను గుర్తుంచుకోవాలి. మరిన్ని కనుగొనండి ాజూనీతీబిబ లక్కీ బాంబూను ఏ దిశలో ఉంచాలి? వాస్తు శాస్త్రం ప్రకా రం లక్కీ బాంబూ మొక్కను ఉంచడాని కి తూర్పు దిశ అత్యంత అనుకూ లమైనది. తూర్పు దిక్కు ఆరోగ్యం, ఎదుగుదలకు ప్రతీకగా నిలుస్తుంది. ఈ దిశలో వెదురు మొక్కను ఉంచడం వల్ల కుటుంబంలో శాంతి నెలకుంటుంది,

పురోగతి సాధ్యమవుతుంది. ఒకవేళ ఆఫీసులో లేదా పని చేసే డెస్క్ మీద ఉంచుకోవాలనుకుంటే, ఇది కెరీర్ ఎదుగుదలకు, కొత్త అవకాశాలకు దోహదపడుతుంది. సాధారణంగా రెండు నుంచి మూడు అడుగుల ఎత్తున్న మొక్కలను ఎంచుకోవడం మంచిది. అలాగే పడకగదిలో రెండు కాడలు ఉన్న లక్కీ బాంబూ మొక్కను పెడితే దంపతుల మధ్య అనురాగం పెరుగుతుందని విశ్వసిస్తారు. ప్రతి పని కూడా సజావుగా సాగుతుందని విశ్వసిస్తారు. వెదురుకు వేగంగా పెరిగే గుణం ఉందనే విషయం తెలిసిందే. అలాగే తమ కుటుంబం కూడా పురోగతి చెందుతుందని నమ్ముతారు. కాడల సంఖ్యకు ఉండే ప్రాధాన్యం లక్కీ బాంబూ కుండీలో ఉండే కాడల సంఖ్యను బట్టి వేర్వేరు ఫలితాలు ఉంటాయని వాస్తు నిపుణులు చెబుతారు. ఆ విశ్లేషణను క్రింది పట్టికలో చూడవచ్చు: కాడల సంఖ్య లభించే శుభ ఫలితం 2 కాడలు దాంపత్య జీవితంలో ప్రేమ, బలమైన సంబంధాలు 3 కాడలు సంతోషం, సంపద, దీర్ఘాయుష్షు 5 కాడలు ఆరోగ్యకరమైన ఎదుగుదల 8 కాడలు ఆర్థిక పురోగతి, అపార సంపద 9 కాడలు అదృష్టం, అఖండ విజయం వాస్తు ప్రకారం లక్కీ బాంబూ ఉన్న పాత్ర చుట్టూ ఎరుపు రంగు రిబ్బన్‌ను కట్టడం ఎంతో శ్రేయస్కరం. ఎందుకంటే వెదురు మొక్క చెక్క తత్వాన్ని కలిగి ఉండగా, ఎరుపు రంగు అగ్ని తత్వానికి సంకేతం. ఈ రెండింటి కలయిక జీవితంలో పంచభూతాల సమతుల్యతను తీసుకువస్తుంది. చేయకూడని పొరపాట్లు ఇవే! ఈ మొక్కను సంరక్షించేటప్పుడు కొన్ని పొరపాట్లు అస్సలు చేయకూడదు. లక్కీ బాంబూకు నేరుగా ఎండ తగిలేలా ఉంచకూడదు, వీటికి తక్కువ వెలుతురు మాత్రమే సరిపోతుంది. కుండీలోని నీరు అపరిశుభ్రంగా మారకుండా చూసుకోవాలి. వారానికి కనీసం ఒక్కసారైనా నీటిని తప్పకుండా మార్చాలి. ఇంట్లో ఎండిపోయిన లేదా దెబ్బతిన్న వెదురు మొక్కలను ఉంచకూడదు, దీనివల్ల ప్రతికూల శక్తి పెరిగే ప్రమాదం ఉంది. ఈ నియమాలను పాటిస్తూ మొక్కను సంరక్షిస్తే అది ఇంటికి అందాన్ని మాత్రమే కాక సకల శుభాలను చేకూరుస్తుంది. ఆతిబఇశ్రీజీతిఏవతీ: వాస్తు ప్రకారం లక్కీ బాంబూ ప్లాంట్ విశేషాలను తెలియజేయడమే ఈ కథనం ఉద్దేశం. దీనికి సంబంధించిన మరింత సమాచారాన్ని తెలుసుకోవడానికి వాస్తు నిపుణులను సంప్రదించాల్సి ఉంటుంది.

# ఈశాన్య మూలలో బాత్ రూమ్ ఉంటే రోగాలకు వెల్కమ్.. పరిహారాలివే!

వాస్తు శాస్త్రం ప్రకారం ఈశాన్య దిక్కు జల తత్వం వాటర్ ఎలిమెంట్ తో ముడిపడి ఉంటుంది. బాత్‌రూమ్ కూడా నీటితో సంబంధం కలిగి ఉండటం వల్ల రెండు జల శక్తులు ఘర్షణపడి సమస్యలు తలెత్తుతాయి. ఈ వాస్తు దోషం కారణంగా కుటుంబ సభ్యులు తరచుగా అనారోగ్యంతో బాధపడతారు. తలనొప్పి, జీర్ణ సమస్యలు, కిడ్నీ సంబంధిత రోగాలు, దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఈశాన్యం మూలలో బాత్ రూమ్ ఉంటే కలిగే నష్టాలివే పిల్లలు మరియు వృద్ధులు ఎక్కువగా ఆనారోగ్యంతో దెబ్బతింటారు. ధనం నిలవకుండా పోవడం, అనవసర ఖర్చులు పెరగడం, వ్యాపారాల్లో నష్టాలు, ఉద్యోగంలో అడ్డంకులు ఎదురవుతాయి. ఆర్థిక వృద్ధి మందగించి, అప్పులు పెరిగే పరిస్థితి ఏర్పడవచ్చు. దీనివలన ఇంట్లో మనశ్శాంతి దెబ్బతింటుంది. కలహాలు, ఒత్తిడి, నిద్రలేమి సాధారణమవుతాయి. పిల్లల చదువులో ఆటంకాలు, నిర్ణయాలు తీసుకోవడంలో గందరగోళం, సంబంధాల్లో విభేదాలు ఏర్పడతాయి. ఇంటి నెగిటివిటీ దీనితో ... పరిహారాలు ఇలా కొన్ని సందర్భాల్లో ఆధ్యాత్మిక ప్రగతి కూడా నిరోధించబడుతుంది. ఈ దోషం వల్ల ఇంటి మొత్తం వాతావరణం నెగెటివ్‌గా మారి, అన్ని రంగాల్లో అడ్డంకులు ఎదురవుతాయని అనుభవజ్ఞులు చెబుతున్నారు. అయితే ఈ వాస్తు దోష నివారణకు తీసుకోవాల్సిన నివారణ చర్యలు తప్పక తీసుకోవాలి. పూర్తి స్థాయిలో బాత్‌రూమ్‌ను మార్చడం సాధ్యం కాకపోతే, కొన్ని సులభమైన మరియు ప్రభావవంతమైన పరిహారాలు అనుసరించవచ్చు: సానుకూలత కోసం బాత్ రూమ్ లో ఇది పెట్టండి బాత్‌రూమ్ తలుపు ఎప్పుడూ మూసి ఉంచాలి. టాయిలెట్ సీట్ మూతను కూడా వేసి ఉంచడం చాలా ముఖ్యం. ఇది నెగెటివ్ ఎనర్జీ వ్యాప్తిని నియంత్రిస్తుంది. బాత్‌రూమ్‌లో ఒక చిన్న గిన్నెలో సముద్రపు ఉప్పు లేదా రాళ్ల ఉప్పును ఉంచండి. ప్రతి వారం ఒకసారి మార్చాలి. ఉప్పు ప్రతికూల శక్తులను గ్రహించి శుద్ధి చేస్తుంది. ఇంటికి సానుకూలతను ఇస్తుంది. బాత్ రూమ్ లో ఇలాంటి ఏర్పాట్లతో ఎనర్జీ బ్యాలెన్స్ బాత్‌రూమ్‌లో సరైన వెంటిలేషన్ ఏర్పాటు చేయాలి. సూర్యకాంతి చేరేలా చూడాలి. ఎయిర్ ప్యూరిఫైయింగ్ మొక్కలు పీస్ లిల్లీ, స్నేక్ ప్లాంట్ వంటివి ఉంచడం వల్ల ఎనర్జీ బ్యాలెన్స్ అవుతుంది. వాస్తు నిపుణుల సలహాతో వాస్తు పిరమిడ్స్, వాస్తు క్రిస్టల్స్, మిర్రర్స్ లేదా యాంటీ-క్లాక్‌వైజ్ స్వస్తిక్ చిహ్నాలు ఏర్పాటు చేయవచ్చు. ఈశాన్య దిక్కులో పీతాంబర రంగు లేదా తెలుపు రంగు ఉపయోగించడం కూడా మంచిది.



ంశ్రీబనీ ఫీవజీట ఆగ్నేయ దిక్కులో బాత్ రూమ్ ఉంటే ఏం జరుగుతుంది? తప్పదంటే ఏం చెయ్యాలి? ఇలా చేస్తే వాస్తు దోషం పోతుంది నిత్యం బాత్‌రూమ్‌ను శుభ్రంగా ఉంచడం, ధూపం వేయడం వంటి చర్యలు కూడా సహాయపడతాయి. ఈశాన్య మూలలో బాత్‌రూమ్ ఉండటం వల్ల వాస్తు దోషం ఏర్పడి ఆరోగ్యం, ధనం, మానసిక శాంతి ప్రభావితం అవుతాయి. అయితే సరైన పరిహారాలతో ఈ దోషాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.



# ఫిఫా ప్రపంచ కప్ 2026: చరిత్ర సృష్టించిన కాబో వెర్డె



స్పోర్ట్స్ డెస్క్: ఫిఫా ప్రపంచ కప్ 2026లో సంచలనం నమోదైంది. ఆఫ్రికా ఖండంలోని అతి చిన్న దేశాల్లో ఒకటైనా కాబో వెర్డె ఫిఫా వరల్డ్ కప్‌లో చరిత్ర సృష్టించింది. కేవలం 5.30 లక్షల జనాభా కలిగిన ఈ చిన్న దేశం ఇప్పుడు వరల్డ్ కప్ నాకౌట్‌కు చేరుకుని అందరిన ఆశ్చర్యానికి గురి చేసింది. 2010లో స్లోవేకియా తర్వాత ప్రపంచ కప్‌లో గ్రూప్ దశ నుంచి ముందంజ వేసిన తొలి అరంగేట్ర జట్టుగా కాబో వెర్డె నిలిచింది. అలాగే 2006లో ఘనా తర్వాత నాకౌట్‌కు చేరిన తొలి ఆఫ్రికన్ జట్టు కూడా ఇదే కావడం విశేషం.తొలిసారి ఫిఫా ప్రపంచ కప్ టోర్నీ బరిలోకి దిగిన ఈ జట్టు.. ఆడిన మూడు మ్యాచుల్లో ఒక్కదాంట్లో కూడా విజయం సాధించలేదు. అయినా, రౌండ్ 32కు చేరుకొని వార్తల్లోకెక్కింది. గ్రూప్-హెచ్‌లో స్పెయిన్, ఉరుగ్వే, సౌదీ అరేబియా జట్లతో కాబో వెర్డె బరిలోకి దిగింది. స్పెయిన్ మూడు మ్యాచుల్లో రెండు విజయాలు, ఒక డ్రాతో అగ్రస్థానంలో నిలిచింది. కాబో వెర్డె మాత్రం ఆడిన మూడు డ్రాలు చేసుకుని రెండో స్థానంతో నాకౌట్‌కి చేరింది. నాకౌట్‌లో జులై 3న బలమైన అర్జెంటీనాతో ఈ జట్టు తలపడన ుంది.మరోవైపు స్పెయిన్ చేతిలో 1-0 తేడాతో ఉరుగ్వే ఓటమి పాలైంది. దీంతో సౌదీ అరేబియాతోపాటు ఉరుగ్వే ఇంటిముఖం పట్టాయి. అలానే ఫిఫా ప్రపంచ కప్‌లో ఫ్రాన్స్ దూసుకెళ్తోంది. హ్యాట్రిక్ విజయాలతో గ్రూప్-ఐ లో అగ్రస్థానంతో నాకౌట్‌కు చేరుకుంది. ఇవాళ జరిగిన మ్యాచ్‌లో 4-1 తేడాతో నార్వేపై విజయం సాధించింది. ఇదే గ్రూప్ నుంచి సెనెగల్ 5-0 తేడాతో ఇరాక్‌ను ఓడించింది. దీంతో ఫ్రాన్స్, నార్వే, సెనెగల్ నాకౌట్‌కు చేరుకున్నాయి.

# యూఎస్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ సెమీస్‌కు రౌనక్




స్పోర్ట్స్ డెస్క్: యూఎస్ ఓపెన్ 300 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు అదరగొట్టేస్తున్నారు. పురుషుల, మహిళలు విభాగంలో ముగ్గురు ప్లేయర్లు సెమీస్‌కు దూసుకెళ్లారు. మహిళల సింగిల్స్‌లో దేవికా సిహాగ్ విజయం సాధించగా.. పురుషుల విభాగంలో కిదాంబి శ్రీకాంత్, రౌనక్ చౌహాన్ సెమీ ఫైనల్స్‌లో అడుగు పెట్టారు.ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 18 ఏళ్ల యువ షట్లర్ రౌనక్ చౌహాన్ ఇప్పుడు బ్యాడ్మింటన్‌లో హాట్ టాపిక్‌గా మారాడు. ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో టాప్ సీడ్, 6వ ర్యాంకర్ అయిన టియెన్ చెన్‌ను వరుస గేమ్‌లలో 21-17, 26-24 తేడాతో ఓడించి రౌనక్.. క్వార్టర్స్‌కు చేరుకున్నాడు. క్వార్టర్స్‌లోనూ కేవలం 38 నిమిషాల్లోనే ఇజ్రాయెల్ టాప్ ప్లేయర్ మిషా జిల్బెర్‌మన్‌ను చిత్తు చేశాడు. 23-21, 21-11 తేడాతో విజయం సాధించాడు. దీంతో తొలిసారి మెగా టోర్నీ సెమీస్‌లో అడుగు పెట్టాడు.మరో సింగిల్స్‌లో సీనియర్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్ 21-9, 12-21, 21-8 తేడాతో చైనీస్ తైపీ ప్లేయర్ లియావో జౌపును ఓడించాడు. ఇవాళ జరగనున్న సెమీస్‌లో జపాన్‌కు చెందిన నాలుగో సీడ్ యుదై ఒకిమోటోతో శ్రీకాంత్ తలపడతాడు. మహిళల సింగిల్స్‌లో దేవిక మరోసారి నిలకడైన ప్రదర్శనతో జపాన్ ప్లేయర్ రికో గుంజిని 22-20, 21-19 తేడాతో ఓడించింది. రెండు గేమ్‌ల చివరి దశల్లోనూ సంయమనం కోల్పోకుండా ఆడిన దేవిక..డెన్మార్క్ క్రీడాకారిణి లైన్ క్రిస్టోఫర్సన్‌తో సెమీఫైనల్ పోరుకు సిద్ధమైంది.

# ఐర్లాండ్ చేతిలో ఓటమిపై స్పందించిన అభిషేక్ శర్మ




స్పోర్ట్స్ డెస్క్: విదేశీ పిచ్ పరిస్థితులకు త్వరగా అలవాటు పడకపోవడమే ఐర్లాండ్ చేతిలో భారత జట్టు ఓటమికి ప్రధాన కారణమని యువ బ్యాటర్ అభిషేక్ శర్మ అభిప్రాయపడ్డాడు. బెల్‌ఫాస్ట్ వేదికగా జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో ఐర్లాండ్ జట్టు అద్భుత ప్రదర్శనతో భారత్‌పై 34 పరుగుల తేడాతో చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది. ఏ ఫార్మాట్‌లోనైనా ప్రపంచ టీ20 ఛాంపియన్ భారత్‌పై ఐర్లాండ్‌కు ఇదే తొలి విజయం కావడం విశేషం.మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో అభిషేక్ శర్మ మాట్లాడుతూ.. 'నిరంతర షెడ్యూల్‌తో వెనువెంటనే మ్యాచ్‌లు ఆడుతున్నప్పుడు, కొద్దిపాటి ప్రాక్టీస్ సెషన్లలోనే అక్కడి వాతావరణానికి, పిచ్ పరిస్థితులకు అలవాటు పడటం ఎంతో కీలకం. ఒక బలమైన జట్టుగా మేము ఆ పనిని వేగంగా చేయాల్సి ఉండింది. ఈ రోజు కూడా మేము అదే ప్రయత్నం చేశాం. కానీ దురదృష్టవశాత్తూ అది వర్కవుట్ కాలేదు' అని తెలిపాడు.తొలి మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఐర్లాండ్.. భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొని 183 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం లక్ష్య ఛేదనలో తడబడిన టీమిండియా, ఐరిష్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు వికెట్లు సమర్పించుకుంది. 18.5 ఓవర్లలో 148 పరుగులకే ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కేవలం 20 బంతుల్లో 50 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఆదివారం ఇరుజట్ల మధ్య చివరి టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ నాటికైనా తప్పులను దిద్దుకుని, పరిస్థితులకు త్వరగా అలవాటు పడి బలంగా పుంజుకుంటామని అభిషేక్ ధీమా వ్యక్తం చేశాడు.

# అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ రద్దు.. ఎందుకంటే!




స్పోర్ట్స్ డెస్క్: ఐర్లాండ్‌తో జరిగిన తొలి టీ20లో భారత్ జట్టు ఘోరంగా ఓడిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ మాత్రమే రాణించాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా ఈ ఓపెనింగ్ బ్యాటర్ మాత్రం దూకుడుగానే ఆడుతూ స్కోరు బోర్డుపై పరుగులు జమ చేశాడు. ఈ క్రమంలోనే అభిషేక్ శర్మ 19 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. ఇందుకు సంబంధించిన బీసీసీఐ ట్వీట్ కూడా చేసింది.అభిషేక్ శ్మర సైతం తన కెరీర్‌లోని మరో హాఫ్ సెంచరీని చేసినట్లు సెలబ్రేట్ చేసుకున్నాడు. అయితే, ఆ వెంటనే 7.6వ ఓవర్‌లో లియామ్ మెకర్తీ బౌలింగ్‌లో బెంజమిన్‌కు క్యాచ్ ఇచ్చి అభిషేక్ శర్మ పెవిలియన్‌కు చేరాడు. ఇక్కడే ఓ ట్విస్ట్ చోటుచేసుకుంది. అభిషేక్ శర్మ చేసిన అర్ధ సెంచరీ రద్దైంది. అతడి హాఫ్ సెంచరీని రద్దు చేసినట్లు స్కోరు బోర్డులో రివైజ్డ్ స్కోరు వచ్చింది. దీంతో కాసేపు అభిమానులు షాకయ్యారు. ఇందుకు కారణం మూన్‌డ్రా బౌలింగ్ (భారత్ ఇన్నింగ్స్ 5వ ఓవర్)లో అభిషేక్ శర్మ సింగిల్ తీశాడు. అయితే, ఆ తర్వాత అది లెగ్‌బైగా తేలింది.దీంతో అభిషేక్ ఖాతాలో నుంచి ఆ పరుగు తొలగించారు. ఫలితంగా 20 బంతుల్లో అభిషేక్ శర్మ 49 పరుగులు చేసినట్లు తేలింది. అభిషేక్ ఔటైన అనంతరం, భారత్ దారుణంగా కుప్పకూలింది. ఎనిమిది ఓవర్లలోపే 80/3 స్కోరుకు చేరిన భారత్.. ఆ తర్వాత 148 పరుగులకే ఆలౌట్ అయింది. ఛేజింగ్‌లో ఆ ఎడమచేతి వాటం ఓపెనర్ తప్ప మరెవరూ 25 పరుగుల మార్కును దాటలేకపోవడంతో, ఐర్లాండ్ 34 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆఖరి టీ20 ఆదివారం జరగనుంది. ప్రస్తుతం భారత్ చేతిలో సిరీస్‌ను చేసే అవకాశం మాత్రమే ఉంది.

# జర్మనీకి ఈక్వె'డర్'



సౌదీ అరేబియా చీ కేప్ వెర్డె(ఉదయం 5.30)స్పెయిన్ చీ ఉరుగ్వే (ఉ.5.30)బెల్జియం చీ న్యూజిలాండ్( ఉదయం 8.30)ఈజిప్టు చీ ఇరాన్ (ఉ .8.30)ఇంగ్లండ్ చీ పనామా(ఆదివారం తెల్లవారుజాము 2.30)క్రొయేషియా చీ ఘనా(ఆదివారం తెల్లవారుజాము 2.30)మాజీ విజేతకు ఈక్వెడార్ షాక్‌నాకౌట్‌లో ప్రవేశంర్యాంకుల్లో తన కంటే తక్కువ స్థాయి జట్ల చేతుల్లోనే నెగ్గలేకపోయింది.. దరిమిలా ప్రమాదంలో పడిన నాకౌట్ బెర్త్.. ఈ నేపథ్యంలో నాలుగుసార్లు చాంపియన్ జర్మనీని అడ్డుకోవడం దుర్లభమని, ఇక ఇంటిముఖం తప్పదని ఈ పోరుకు ముందు ఆ జట్టుపై వెలువడిన అంచనాలు..కానీ ఆ విశ్లేషణలను పటాపంచలు చేసింది.. ప్రత్యర్థికి షాకిచ్చి సగర్వంగా తదుపరి రౌండ్‌కు చేరింది ఈక్వెడార్.ఈస్ట్‌రూథర్‌ఫోర్డ్ (యూఎస్): వింగర్ గొంజాలెజ్ ప్లాటా మాయ చేశాడు. ఆశలు వదులుకొన్న చోట అద్భుతం సృష్టించాడు. 77వ నిమిషంలో గోల్ చేసి యావత్ ఈక్వెడార్‌ను ఆనంద డోలికల్లో ముంచెత్తాడు. దాంతో ఫిఫా వరల్డ్ కప్‌లో భాగంగా గ్రూప్ 'ఇ'లో జరిగిన కీలక మ్యాచ్‌లో ఈక్వెడార్ 2-1తో పటిష్టమైన జర్మనీకి ఝలకిచ్చి నాకౌట్‌కు చేరింది. అంతకుముందు జర్మనీ తరఫున ఏకైక గోల్‌ను లెరాయ్ సనే రెండో నిమిషంలోనే చేశాడు. ఈక్వెడార్ జట్టులో మరో గోల్‌ను నిల్సన్ అంగ్యులో తొమ్మిదో నిమిషంలో సాధించాడు. కాగా.. మొదటి రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన జర్మనీ గ్రూప్ టాపర్‌గా ఇప్పటికే రౌండ్-32లో ప్రవేశించింది. గ్రూప్ రన్నరప్‌గా ఐవరికోస్ట్ కూడా తదుపరి దశకు ముందంజ వేసింది. ఇక మూడో అత్యుత్తమ స్థానం సాధించిన ఈక్వెడార్ కూడా నాకౌట్‌లో అడుగుపెట్టింది. ఈక్వెడార్ ఈ దశకు చేరడం ఇది రెండోసారి. 2006లో కూడా ఆ జట్టు రౌండ్-32కి ముందంజ వేసింది.

**'టాప్' లేపిన నెదర్లాండ్స్**

గ్రూప్ 'ఎఫ్' టాపర్‌గా నెదర్లాండ్స్ జట్టు నాకౌట్‌లో అడుగుపెట్టింది. నెదర్లాండ్స్ 3-1తో ట్యునీసియాను ఓడించింది. బ్రియాన్ బాబీ (7వ నిమిషం), జాన్ పాల్ వాన్ హెక్ (62వ) నెదర్లాండ్స్‌కు గోల్స్ చేశారు. ట్యునీసియా ఆటగాడు ఎలీస్ ఖిరి (3వ) సెల్ఫ్‌గోల్‌తో నెదర్లాండ్స్‌కు మూడో గోల్ లభించింది. హాజెమ్ మస్తోరి (54ని.) ట్యునీసియాకు ఏకైక గోల్ అందించాడు. అర్లింగ్టన్‌లో జరిగిన ఇదే గ్రూప్ మ్యాచ్‌లో జపాన్, స్వీడన్ పోరు 1-1తో డ్రాగా ముగిసింది. డైజెన్ (56వ ని.) జపాన్‌కు, ఆంథోనీ (62వ ని.) స్వీడన్‌కు గోల్స్ చేశారు. నెదర్లాండ్స్‌తోపాటు, జపాన్, స్వీడన్ కూడా తదుపరి రౌండ్‌కు చేరాయి.

**తుర్కియే చేతిలో అమెరికా బోల్తా**

గ్రూప్ 'డి' మ్యాచ్‌లో తుర్కియే 3-2తో ఆతిథ్య అమెరికాకు షాకిచ్చింది. ఆస్టన్ (3వ) సెబాస్టియన్ (49వ) అమెరికాకు గోల్స్ చేశారు. అర్డా (10వ), బారిస్ (31వ), కాన్ (90+8) తుర్కియేకు గోల్స్ అందించారు.

**ఐవరికోస్ట్ తొలిసారి..**

ఐవరికోస్ట్ జట్టు ప్రపంచ కప్‌లో తొలిసారి నాకౌట్‌కు చేరింది. గ్రూప్ 'ఇ'లో ఫిలడెల్ఫియాలో జరిగిన మ్యాచ్‌లో ఐవరికోస్ట్ 2-0తో కురకావోపై గెలిచింది. నికొలాస్ పెపె రెండు గోల్స్‌తో అదరగొట్టాడు.

**ఆస్ట్రేలియా ముందంజ**

గ్రూప్ 'డి'లో ఆస్ట్రేలియా-పరాగ్వే మ్యాచ్ 0-0తో ఫలితం తేలకుండా ముగిసింది. డ్రా చేసుకున్నా ఆస్ట్రేలియా జట్టు నాకౌట్‌కు చేరింది.

# కెప్టెన్‌గా ఇది ఒక గొప్ప ఆరంభం: టీమిండియా కెప్టెన్ అయ్యర్



స్పోర్ట్స్ డెస్క్: 2026 టీ20 ప్రపంచ కప్ ఛాంపియన్ అయిన భారత జట్టుకు ఘోర పరాభవం ఎదురైంది. అలానే టీమిండియా టీ20 కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌కు తొలి మ్యాచ్‌లోనే ఓటమి చవిచూశాడు. పసికూన ఐర్లాండ్ చేతిలో భారత జట్టు అనూహ్య రీతిలో ఓడిపోయింది. బెల్‌ఫాస్ట్ వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో శ్రేయస్ సేన 34 పరుగుల తేడాతో ఐర్లాండ్ చేతిలో పరాజయం పాలైంది. మ్యాచ్ అనంతరం శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ.. ఓడినప్పటికీ కెప్టెన్‌గా ఇది ఒక గొప్ప ఆరంభమని వ్యాఖ్యానించాడు.శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ..' మ్యాచ్ ప్రారంభంలో మా బౌలర్లు బాగా బౌలింగ్ చేశారని నేను అనుకుంటున్నాను. వారు లైన్ అండ్ లెన్త్‌తో బౌలింగ్ చేశారు. అలాగే రెండు వికెట్లు కూడా తీశారు. దాంతో మాకు అద్భుతమైన ఆరంభం లభించింది. కానీ మధ్యలో మేము ఆటపై పట్టు వదిలేసినట్లు అనిపించింది. మా ఇన్నింగ్స్ ఆరంభం కూడా చాలా చక్కగా ప్రారంభమైంది. కానీ మధ్యలో వరుస వికెట్లు పడటంతో మ్యాచ్‌పై పట్టుకోల్పోయాము' అని తెలిపాడు.'ఏదీ సులువుగా దొరకదు. కఠినంగా శ్రమిస్తేనే విజయం వరిస్తుంది. గతంలో ఏం జరిగిందన్న విషయంతో సంబంధం లేకుండా.. వర్తమానంలో జీవించడం ముఖ్యం. ప్రత్యర్థిని కట్టడి చేసే అవకాశం లభిస్తే.. ఎట్టిపరిస్థితుల్లోనూ చేజారనీయకూడదు. ఇక్కడ వాళ్లు 140 పరుగులు చేయడం గొప్పే అనిపించింది. కానీ వారిని మేము కట్టడి చేయలేకపోయాము. ఇలాంటి పిచ్‌లపై మరిన్ని మ్యాచ్‌లు ఆడాలి. అప్పుడే వికెట్‌పై మాకు ఓ అవగాహన వస్తుంది. ఏదేమైనా కెప్టెన్‌గా నాకిది గొప్ప ఆరంభమే' అని శ్రేయస్ అయ్యర్ పేర్కొన్నాడు.

# సినిమా

## 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47' మూవీ విడుదల తేదీ ఖరారు





తెలుగు సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న క్రేజీ కాంబినేషన్ ఎట్టకేలకు వెండితెరపై సందడి చేయడానికి సిద్ధమైంది. విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో వస్తోన్న కుటుంబ కథా చిత్రం "ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47 ? ఏజ47" విడుదల తేదీ ఖరారైంది. ఈ చిత్రాన్ని అక్టోబర్ 2, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో భారీస్థాయిలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది.

ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచేసింది. ఈ పోస్టర్ సినిమాలోని హృద్యమైన, ఉత్సాహభరితమైన ప్రపంచాన్ని పరిచయం చేస్తోంది. ఇందులో వెంకటేష్, శ్రీనిధి శెట్టి ఎంతో హుందాగా, ఆకర్షణీయంగా కనిపిస్తూ, ఆత్మీయ కుటుంబ కథకు అద్దం పట్టేలా ఉన్నారు. ఈ చిత్రం భావోద్వేగాలు, వినోదం, హృదయాన్ని హత్తుకునే క్షణాలతో నిండిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందని పోస్టర్ స్పష్టం చేస్తోంది.

వెంకటేష్, త్రివిక్రమ్ కలయికలో వస్తున్న సినిమా కావడంతో ప్రకటన వచ్చినప్పటి నుంచే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. త్రివిక్రమ్ శైలిలో మనసును హత్తుకునే భావోద్వేగాలు, గుర్తుండిపోయే పాత్రలు, కట్టిపడేసే హాస్యం, అర్థవంతమైన కథనం కలగలిపి, ప్రేక్షకులకు సంపూర్ణమైన సినిమా అనుభూతిని అందించడానికి 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47' సిద్ధమవుతోంది. తన సహజమైన ఆకర్షణ, అద్భుతమైన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను అలరించే వెంకటేష్.. ఈసారి కూడా కుటుంబ విలువలతో కూడిన పాత్రలో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించనున్నారు.

ఈ చిత్రానికి అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. ఎస్. థమన్ సంగీతం అందిస్తుండగా, రవి కె. చంద్రన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, కెవిన్ కుమార్ యాక్షన్ సన్నివేశాల కొరియోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు.

హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత విజయవంతమైన కలయికలో ఒకటైన వెంకటేష్?త్రివిక్రమ్ కాంబో మరోసారి కలిసి వస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి.

అక్టోబర్ 2, 2026న పండుగ సీజన్‌లో విడుదల కానున్న "ఆదర్శ కుటుంబం హౌస్ నం: 47" చిత్రం, ఒక పరిపూర్ణ కుటుంబ వినోదభరిత చిత్రంగా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. వెంకటేష్ ఆకట్టుకునే స్క్రీన్ ప్రజెన్స్, త్రివిక్రమ్ అద్భుతమైన కథాకథనం కలయికతో ఆవిష్కృతమయ్యే మ్యాజిక్‌ను చూడటానికి అభిమానులు, సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## మీరా ప్రొడక్షన్స్ ప్రొడక్షన్ నెం.1 మూవీ ప్రారంభం




మీరా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై మౌర్య సిద్ధవరం, తన్వి ఆకాంక్ష హీరో హీరోయిన్లుగా రూపొందుతోన్న చిత్రం శనివారం లాంఛనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. హైదరాబాద్ రామానాయుడు స్టూడియోస్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా..అల్లు స్నేహ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. యంగ్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్ స్క్రిప్ట్‌ను అందించారు. ఈ సందర్భంగా...

నిర్మాత సందీప్ రామినేని(శాండి) మాట్లాడుతూ "మా బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం.1 మూవీగా రాబోతోన్న ఈ సినిమా ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్. డైరెక్టర్ గీత సి.శేఖర్ ఫన్ ఎంటర్‌టైనింగ్ కంటెంట్‌తో సినిమాను రూపొందిస్తూనే ఓ ఎమోషనల్ టచ్‌తో ఉండేలా స్క్రిప్ట్‌ను రెడీ చేశారు. మౌర్య, తన్వి జోడీ క్యూట్‌గా మెప్పించనున్నారు. ఆగస్ట్ నుంచి షూటింగ్‌ను ప్రారంభించబోతున్నాం. త్వరలోనే సినిమాలోని ఇతర నటీనటులు, టెక్నీషియన్స్‌కు సంబంధించిన వివరాలను తెలియజేస్తాం" అన్నారు.

నటీనటులు: మౌర్య సిద్ధవరం, తన్వి ఆకాంక్ష తదితరులు

## రాజఉ (సంబరాల ఏటిగట్టు) మూవీ ఫైనల్ షెడ్యూల్ ప్రారంభం




మెగా హీరో సాయి దుర్గ తేజ్ ప్రతిష్టాత్మక పాన్–ఇండియా ప్రాజెక్ట్ రాజఉ (సంబరాల ఏటిగట్టు). రోహిత్ కేపీ దర్శకత్వంలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. 'అసుర ఆగమన' గ్లింప్స్, ప్రమోషనల్ కంటెంట్ కి వస్తున్న భారీ స్పందనతో ఈ చిత్రంపై హ్యూజ్ బజ్ నెలకొంది. పాన్–ఇండియా సంచలనం 'హనుమాన్'ను అందించిన ఈ నిర్మాణ సంస్థ, అత్యున్నత స్థాయి సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తోంది. భారీ సెట్ల నుండి అత్యున్నత సాంకేతిక ప్రమాణాల వరకు, నిర్మాతలు రాజీపడకుండా గొప్ప విజన్ తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

నిర్మాణంలో చివరి, అత్యంత కీలకమైన దశకు నాంది పలుకుతూ 'సంబరాల ఏటిగట్టు' చిత్రం ఈరోజు హైదరాబాద్‌లో చివరి షెడ్యూల్ చిత్రీకరణను ప్రారంభించింది. అత్యంత అద్భుతమైన యాక్షన్–ప్యాక్డ్ సన్నివేశాలకు జీవం పోయడానికి, ప్రత్యేకంగా ఒక భారీ సెట్‌ను గ్రాండ్‌గా నిర్మించారు. ఈ చివరి షెడ్యూల్‌లో ప్రధాన తారాగణం పాల్గొనే కీలకమైన ఘట్టాలు ఉంటాయి, ఇది ఒక మరపురాని సినిమా ఎక్స్ పీరియన్స్ కి వేదిక కానుంది.

సాయి దుర్గ తేజ్ తన కెరీర్‌లోనే అత్యంత పవర్ ఫుల్, ఇంటెన్స్ పాత్రలలో కనిపించబోతున్నారు. విలక్షణమైన కథలను ఎంచుకోవడంలో పేరుగాంచిన సాయి తేజ్ ఈ సినిమా కోసం అద్భుతమైన ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. ఇది ప్రేక్షకులకు మునుపెన్నడూ చూడని మాస్ అప్పీల్‌తో కూడిన సినిమాని ప్రామిస్ చేస్తోంది.

దర్శకుడు రోహిత్ కేపీ ఈ చిత్రాన్ని పవర్ ఫుల్ కథనం, ఉత్కంఠభరితమైన విజువల్స్, హై–ఆక్టేన్ సన్నివేశాల మేళవింపుతో ఒక గ్రాండ్ యాక్షన్ డ్రామాగా రూపొందిస్తున్నారు. ఇది ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్ ఇండియన్ చిత్రాలలో ఒకటిగా నిలుస్తోంది.

విభిన్న ప్రదేశాలలో పలు షెడ్యూళ్లను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఇప్పుడు చివరి దశలోకి ప్రవేశించింది. ఈ షెడ్యూల్ పూర్తయిన వెంటనే పోస్ట్–ప్రొడక్షన్ పనులు ప్రారంభం కానున్నాయి.

ఈ చిత్రంలో ఒక టాప్ బాలీవుడ్ నటుడు కీలక పాత్ర పోషిస్తుండగా, ఐశ్వర్య లక్ష్మి, జగపతి బాబు, సాయి కుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ళ ప్రముఖ పాత్రలలో కనిపించనున్నారు.

డీవోపీ వెట్రివేల్ పళనిస్వామి ఈ భారీ చిత్రాన్ని అద్భుతంగా చిత్రీకరించగా, బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతాన్ని అందించారు. ఎడిటర్ నవీన్ విజయ్ కృష్ణ, ప్రొడక్షన్ డిజైనర్ గాంధీ నడికుడికర్.

అభిమానులు, సినీ ప్రేమికులలో అంచనాలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే ఒక సంపూర్ణ పండుగ వినోదాన్ని అందించాలనే లక్ష్యంతో నిర్మాతలు 2026 డిసెంబర్‌లో ఈ చిత్రాన్ని ఘనంగా థియేటర్లలో విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు.

ఖచ్చితమైన విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తారు.

తారాగణం: సాయి దుర్ష తేజ్, ఐశ్వర్య లక్ష్మి, జగపతి బాబు, సాయి కుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ల

## 'హే చికీతా' చిత్రం పెద్ద విజయం సాధించాలి – సి. కళ్యాణ్




అమరావతి మూవీ మేకర్స్, సుందరకాండ మోషన్ పిక్చర్స్ ఎల్‌ఎల్‌పి బ్యానర్ల మీద ఎన్. అశోక ఆర్‌ఎన్‌ఎస్, 'గరుడవేగ' అంజి సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'హే చికీతా'. ఈ మూవీకి ధన్ రాజ్ లెక్కల దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో అభినవ్ మణికంఠ, దివిజ, తన్మయి కుషి ముఖ్య పాత్రలను పోషించారు. ఈ మూవీని జూలై 24న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో శనివారం నాడు టీజర్‌ను ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్, జి. నాగేశ్వర్ రెడ్డి రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌కి ప్రముఖ నిర్మాతలు సి.కళ్యాణ్, దామోదర్ ప్రసాద్, రామసత్య నారాయణ, ప్రముఖ దర్శకులు నాగేశ్వర్ రెడ్డి, దశరథ్ వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో..

×సి. కళ్యాణ్ మాట్లాడుతూ× .. 'అంజి నా శిష్యుడు. అతనికి మంచి టాలెంట్ ఉంది. మా ప్రభాకర్ కూతురు దివిజకు మంచి విజయాలు దక్కాలి. నిర్మాతగా అశోక్‌ని తెలుగులోకి తీసుకు వస్తుండటం ఆనందంగా ఉంది. టీజర్ నాకు చాలా నచ్చింది. ఇందులో హార్ట్ టచింగ్ సాంగ్స్ ఉన్నాయి. అంజి పక్కన ఉన్నాడు కాబట్టి దర్శకుడు సినిమాని బాగానే తీసి ఉంటారు. దివిజను చూస్తుంటే మా ఇంటి నుంచే హీరోయిన్‌గా వస్తున్నట్టుంది. ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

×ప్రభాకర్ మాట్లాడుతూ× .. "హే చికీతా' కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఇంత మంచి గెస్టులు రావడం చూస్తుంటే ఇక్కడే సక్సెస్ అయినట్టుగా అనిపిస్తోంది. ధన్ రాజ్ ఈ కథను చెప్పినప్పుడు ఫస్ట్ హాఫ్‌లో సీన్స్ విని పడి పడి నవ్వుకుని చాలా ఎంజాయ్ చేశాం. త్రివిక్రమ్, పూరి జగన్నాథ్, దశరథ్ లాంటి దర్శకులంతా మా ధన్ రాజ్‌లో ఉన్నాడు. ఈ కథే ఈ చిత్రానికి హీరో. రైతే రాజు అనే కాన్సెప్ట్, పవనిజంకి చాలా లింక్ ఉంటుంది. ఇలాంటి ఓ కథను అన్ని వర్గాల ఆడియెన్స్‌ని మెప్పించేలా ధన్ రాజ్ రాసుకున్నాడు. మన మధ్య, మన చుట్టూ జరిగే కథలు ఈ మధ్య రావడం లేదు. ఇలాంటి రియలిస్టిక్ చిత్రాల్ని ఆదరించాలి. ధన్ రాజ్ తన ఊర్లో జరిగిన ఘటనల్ని అల్లుకుని ఈ కథను రాసుకున్నారు. చరణ్ అర్జున్ పాటలు గొప్పగా ఉంటాయి. ఇందులో నటించిన ప్రతీ ఒక్క ఆర్టిస్ట్ గొప్పోడే. అంజి గారి వర్క్ చూసి ఆశ్చర్యపోయాను. ఎక్కడా ఒక్క రూపాయి వృథా కాకుండా షూట్ చేశారు. సింగిల్ షెడ్యూల్‌లో ఈ మూవీ పూర్తి చేశారు. ఇందులో నేను ఒక మంచి పాత్రను పోషించాను. దివిజ తన పాత్రకు తగ్గట్టుగా మేకోవర్ అయింది. ఈ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

×దర్శకుడు ధన్ రాజ్ లెక్కల మాట్లాడుతూ× .. 'అంజి గారి వల్లే నాకు డైరెక్షన్ ఛాన్స్ వచ్చింది. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన అశోక్ గారికి థాంక్స్. నేను పవన్ కళ్యాణ్ గారికి వీరాభిమాని. ఊర్లో ఉండే ఓ ఐదుగురు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఏం చేశారు అన్నది ఈ సినిమా కథ. అందుకే 'హే చికీతా' అనే టైటిల్ వచ్చింది. పవన్ కళ్యాణ్ గారి ప్రతీ సినిమాలో ఇంట్రో సాంగ్‌లో మూడు నిమిషాల పాటు సందేశాన్ని ఇస్తారు. నేను అదే లైన్‌తో రైతుల గురించి మూడు గంటల పాటు సినిమా తీశాను. అన్ని రకాల కమర్షియల్ అంశాలను జోడించి కథను రాసుకున్నాను. దివిజ, అభినవ్ చక్కగా నటించారు. నాకు ఈ జర్నీలో సపోర్ట్ చేసిన ఆర్టిస్టులందరికీ థాంక్స్. మా అన్న చరణ్ అర్జున్ నాకెప్పుడూ సపోర్ట్‌గా ఉంటారు. ఆయన సంగీతం గురించి సినిమా చూసిన తరువాత ప్రేక్షకులే మాట్లాడతారు. రైతుల గురించి మాట్లాడే, ఆలోచించే ప్రతీ ఒక్కరికీ ఈ చిత్రం నచ్చుతుంది' అని అన్నారు.

×హీరో అభినవ్ మణికంఠ మాట్లాడుతూ× .. "హే చికీతా'ను అంజి గారి వల్లే చేశాం. చరణ్ అర్జున్ గారి వల్లే నాకు ఈ అవకాశం వచ్చింది. నిర్మాతగా, డీఓపీగా అంజి గారి కష్టాన్ని మేం చూశాం. అశోక్ గారు మా వెన్నంటే నిల్చున్నారు. ధన్ రాజ్ లెక్కలకు మంచి టాలెంట్ ఉంది. ధన్ రాజ్ తన ఊరి కథను అందరికీ చెప్పాలని, తన ఊర్లోనే షూటింగ్ చేశారు. ప్రస్తుతం దివిజ టైం నడుస్తోంది. టైటిల్‌కి న్యాయం చేసేలా కథ ఉంటుంది. సింగిల్ షెడ్యూల్‌లోనే రాత్రిపగలు కష్టపడి కంప్లీట్ చేశాం. మా మూవీని సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.

×దివిజ ప్రభాకర్ మాట్లాడుతూ× .. "హే చికీతా' కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. అంజి గారు, అశోక్ గారు మాకు అండగా నిలిచారు. సింగిల్ షెడ్యూల్‌లో కేవలం 21 రోజుల్లోనే షూటింగ్ ఫినిష్ చేశాం. ధన్ రాజ్ లెక్కల గారికి అద్భుతమైన టాలెంట్ ఉంది. చిట్టి పాత్రను నాకు ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. చరణ్ అర్జున్ గారి సంగీతంలో నేను పార్ట్ అయినందుకు సంతోషంగా ఉంది. మేమంతా కష్టపడి ఈ మూవీని చేశాం. మా సినిమాని జూలై 24న రిలీజ్ చేయబోతోన్నాం. అందరూ చూసి సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.

×నిర్మాత గరుడవేగ అంజి మాట్లాడుతూ× .. 'కొత్త కథల్ని అందించాలనే ఉద్దేశంతోనే ఈ బ్యానర్లను ప్రారంభించాం. మా ఆధ్వర్యంలో మరిన్ని మంచి చిత్రాలు వస్తాయి. 'హే చికీతా' అద్భుతంగా వచ్చింది. మేం ఎంతో మంది గొప్ప దర్శకుల్ని, ఆర్టిస్టుల్ని పరిచయం చేయాలని అనుకుంటున్నాం. అశోక్ గారు ఎక్కువగా మాట్లాడరు. జూలై 24న మా సినిమాని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నాం. కంటెంట్ ఉంటే డిస్ట్రిబ్యూటర్లు, ఓటీటీ సంస్థలు, ఆడియెన్స్ అందరూ సపోర్ట్ చేస్తారు. మా కోసం వచ్చిన ప్రతీ ఒక్క గెస్ట్‌కి థాంక్స్. మా సినిమాని మీడియా ముందుండి నడిపించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

×ప్రముఖ దర్శకుడు నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ× .. "హే చికీతా' మూవీని ఆల్రెడీ చూశాను. చాలా బాగుంది. చరణ్ అర్జున్ పాటలు అందరినీ కట్టి పడేస్తాయి. ధన్ రాజ్‌కి తెలంగాణ ప్రాంతం మీద చాలా పట్టుంది. అదే మనకు తెరపై కనిపిస్తుంది. ఇలాంటి ఓ కొత్త ప్రయత్నం, చిన్న ప్రయత్నంని ఆశీర్వదించేందుకు జనాలు వస్తారా? లేదా? అన్న అనుమానం ఉంది. ఈ చిత్రం అంతా కూడా పవనిజం మీద నడుస్తుంది. పవన్ కళ్యాణ్ ఆరా, ఆయన ఫ్యాన్స్‌కి నచ్చేలా, మెచ్చేలా ఉంటుంది. ఆయన అభిమానులే ఈ మూవీని పెద్ద సక్సెస్ చేస్తారు' అని అన్నారు.

×ప్రముఖ దర్శకుడు దశరథ్ మాట్లాడుతూ× .. "హే చికీతా' చిత్రాన్ని ధన్ రాజ్ అద్భుతంగా తెరకెక్కించారు. దివిజ, అభినవ్ చాలా అద్భుతంగా నటించారు. చరణ్ అర్జున్ ఇచ్చిన మూడు పాటలు గొప్పగా ఉన్నాయి. అంజి విజువల్స్ బాగున్నాయి. ఈ మూవీ మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

×గోపీ మోహన్ మాట్లాడుతూ× .. "హే చికీతా' దర్శకుడు ధన్ రాజ్ పవన్ కళ్యాణ్ గారికి వీరాభిమాని. ఇది టెక్నీషియన్ల సినిమా. చరణ్ మంచి మ్యూజిక్ ఇచ్చాడు. అదే ఆడియెన్స్‌ను థియేటర్ వరకు రప్పిస్తుంది. దివిజ, అభివన్ చక్కగా నటించారు. ఈ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

×కెఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ× .. "హే చికీతా' టైటిల్ బాగుంది. సంగీతం బాగుంది. టీజర్ ఇంట్రెస్టింగ్‌గా ఉంది. రైతే రాజు అనే ట్యాగ్ లైన్ నాకు ఎంతో నచ్చింది. చిత్రయూనిట్‌కి ఆల్ ది బెస్ట్. ప్రభాకర్ కూతురు చక్కగా నటిస్తోందనే పేరు వచ్చింది. ఆమె ఇంకా ఇలానే ఎదగాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

×రామసత్య నారాయణ మాట్లాడుతూ× .. 'అంజికి మంచి టాలెంట్ ఉంది. దివిజ చేస్తున్న ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఈ మూవీకి టైటిల్ బాగుంది. టీజర్ నాకు నచ్చింది. చరణ్ అర్జున్ గారి సంగీతం బాగుంది. దర్శక, నిర్మాతలకు మంచి సక్సెస్ రావాలి' అని అన్నారు.

×రాజ్ నరేంద్ర మాట్లాడుతూ× .. 'ధన్ రాజ్‌తో నాకు ఎన్నో ఏళ్లో అనుబంధం ఉంది. 'హే చికీతా' మూవీని నేను ఆల్రెడీ చూశాను. అద్భుతంగా ఉంది. రైతే రాజు అనే క్యాప్షన్‌కి న్యాయం చేస్తుంది. ఈ సినిమా మంచి విజయం సాధించబోతోంది' అని అన్నారు.

×చరణ్ అర్జున్ మాట్లాడుతూ× .. 'ధన్ రాజ్ లెక్కలతో నాకు ఎన్నో ఏళ్ల అనుబంధం ఉంది. అంజి గారితో నాకు మంచి పరిచయం ఉంది. వారిద్దరూ ఉన్నారనే కథ వినకుండానే సినిమాని ఒప్పుకున్నాం. మా ధన్ రాజ్‌కి ఊరంతా సపోర్ట్ చేసిందంటే.. ఆయన ఎంత మంచి వ్యక్తి అన్నది అర్థం చేసుకోండి. మా సినిమాని కూడా ప్రేక్షకులు అలానే సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. అభినవ్ కష్టం గురించి నాకు తెలుసు. నేను చెప్పానని అభినవ్‌ని తీసుకోవడం ఆనందంగా ఉంది. దివిజ గారు చక్కగా నటించారు. ఈ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

×శివ మల్లాల మాట్లాడుతూ× .. 'అంజి గారి మంచితనం వల్లే ఈ రోజు స్టేజ్ ఇలా నిండిపోయింది. దివిజ మా సొంతింటి అమ్మాయిలాంటిది. ఆమె మల్టీ టాలెంటెడ్. ఆమె ముమ్ముందు మరింత సర్ ప్రైజ్ చేయబోతోంది. చరణ్ అన్న మట్టిలో మాణిక్యంలాంటివాడు. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

×నటుడు దేవీ ప్రసాద్ మాట్లాడుతూ× .. "హే చికీతా' చిత్రంలో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఇదొక గొప్ప చిత్రం. అందులో నేను ఒక మంచి పాత్రను పోషించాను. షూటింగ్ కూడా చకచకా ఫినిష్ చేశారు. చరణ్ అర్జున్ గొప్ప సంగీత దర్శకుడు. దివిజ, అభినవ్ చక్కగా నటించారు. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

×అవినాష్ మాట్లాడుతూ× .. "హే చికీతా' మూవీ షూటింగ్ మా ఊర్లోనే జరిగింది. నా తమ్ముడు ధన్ రాజ్ చాలా కష్టపడతాడు. మంచి కథతో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాడు. ఈ మూవీ ఆల్రెడీ నేను చూశాను. చాలా ఎంటర్టైనింగ్‌గా ఉంది. దివిజ అద్భుతంగా నటించింది. నా తమ్ముడు అజయ్ సొంతంగా ఎదగడం చూస్తుంటే ఆనందంగా ఉంది. అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

×తారాగణం× : అభినవ్ మణికంఠ, దివిజ ప్రభాకర్, తన్మయి కుషి, దేవి ప్రసాద్, ఈటీవీ ప్రభాకర్, అంజి మామ, బలగం సుజాత, యోధా, అజయ్ జబర్దస్త్, అశోక్ వర్ధన్, సాయి కౌశిక్, క్రాంతి రెడ్డి, నేత తదితరులు.

Printed by Published by **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH** on behalf of **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH**, Printed at and Published at 1-7-750/1-3, F 103 and 102, ST. PIOUS SCHOOL ROAD, Sruthi Sadan Apts, Ramnagar, Hyderabad-500020, Telangana. Editor **RAGHURAMA RAJU KALIDINDI.** PRGI NUMBER TGTEL/25/A3603, CELL : 9849379430, MAIL ID: kingdailynewspaper@gmail.com